▶▶ ఎన్ని చట్టాలున్నా.. భద్రత ప్రశ్నార్థకం 7



సమావేశంలో మాట్లాడుతున్న మహిళా కమిషన్ చైర్‌పర్సన్ త్రిపురాన వెంకటరత్నం

మహిళల రక్షణకు చట్టాలున్నా.. అవగాహనా లేమితో వాటిని వినియోగించుకోలేకపోతున్నారు. వరకట్న నిషేధ చట్టం, ఆస్తిలో సమాన హక్కు అమలు కావడం లేదు. బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతిఒక్కరూ నడుం బిగించాలి.

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ త్రిపురాన వెంకటరత్నం

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వికారాబాద్

శుక్రవారం 5 జనవరి 2018 | 20



నిఘా నీడలో.. పర్యాటకం

▶▶ జిల్లాకు పెరగుతున్న పర్యాటకుల తాకిడి
▶▶ అనంతగిరి, కోట్‌పల్లి భద్రత కట్టుదిట్టం
▶▶ సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీసు యంత్రాంగం సన్నాహాలు
▶▶ కమాండ్ కంట్రోల్‌తో సీసీ కెమెరాల అనుసంధానం
▶▶ ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్న ఉన్నతాధికారులు
▶▶ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట

పర్యాటక కేంద్రాలపై నిఘాను పోలీసు యంత్రాంగం కట్టుదిట్టం చేయనుంది. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాలైన అనంతగిరి, కోట్‌పల్లి ప్రాజెక్టుకు రోజురోజుకూ భక్తులు, సందర్శకుల తాకిడి ఎక్కువైంది. శని, ఆదివారల్లో ఈ సంఖ్య రెట్టింపవుతోంది. ఈ నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ కెమెరాలను జిల్లా పోలీసు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయనున్నారు. ఉన్నతాధికారులు ఉన్న చోటు నుంచే అనంతగిరి, కోట్‌పల్లి ప్రాజెక్టు వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించనున్నారు.

7 లో

యాసంగి గోస

చెరువులు, బావులు, బోర్లలో సాగునీరు అందుబాటులో ఉన్నా.. రైతుల మోముపై ఆనందం కనిపించడం లేదు. పెట్టుబడికి ప్రభుత్వరంగ బ్యాంకులు అరకొర రుణాలు మంజూరు చేయగా, సహకార సంఘాలు మాత్రం ఏ ఒక్కరైతుకూ రుణం మంజూరు చేసిన దాఖలాలు లేవు. దీంతో అన్నదాతలు వరినాట్లు వేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. జిల్లాలో రబీ సీజన్‌లో 34 వేల హెక్టార్లలలో సాగు చేయాల్సి ఉండగా కేవలం 16 వేల హెక్టార్‌లలో వేరుశనగ, వరి తదితర పంటలు సాగు చేశారు.




▶▶ ముందుకు సాగని యాసంగి
▶▶ నాటు వేసేందుకు వెనుకడుగు వేస్తున్న రైతన్నలు
▶▶ బ్యాంకు రుణాలు అంతంత మాత్రమే.. ఆదుకోని సహకార సంఘాలు
▶▶ 34 వేల హెక్టార్లకు గాను సాగు చేసింది 16 వేల హెక్టార్లే
▶▶ పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారుల దగ్గరికి వెళ్తున్న అన్నదాతలు

7

సంక్రాంతి తర్వాత గ్రామాల్లో పర్యటిస్తా..

▶▶ ఎన్నికలు ఉన్నా లేకున్నా.. ప్రజల మధ్యే ఉంటా ▶▶ రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

20 లో

తూకంలో జిమ్మిక్కులు

▶▶ పత్తి కొనుగోళ్లలో జీరోదందా ▶▶ రైతులను నిండా ముంచుతున్న వ్యాపారులు
▶▶ మాన్యువల్ కాంటాలు వద్దన్నా.. వాటితోనే తూకం ▶▶ పట్టించుకోని అధికారులు

వివరాలు 10, 11 లో

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలకు చేరువ

▸▸ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం

అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ మల్లారెడ్డి



యాచారం : ఫ్రెండ్లీ పోలీస్ విధానంతో ప్రజలకు చేరువ అవుతున్నాం. నేరాలను నియంత్రించడం కోసం ప్రజల సహకారం తీసుకోవడంతోనే శాంతి భద్రతలు చాలావరకు అదుపులోకి వచ్చాయి. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం డివిజన్‌లోని ఇబ్రహీంపట్నం, యాచారం, ఆదిభట్ల, మంచాల, కందుకూరు, మహేశ్వరం, మాడ్గుల మండలాల్లో నిత్యం రాత్రింబవళ్లు మా సిబ్బంది గస్తీ తిరుగుతున్నారు. నిత్యం నాగార్జునసాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై రెండు ఇంటర్‌సెప్టార్ వాహనాలతో పహరా కాస్తున్నాం. ఏడుగురు ఎస్సైలు, సుమారుగా 62 మంది కానిస్టేబుళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయినా ఉన్న సిబ్బందితో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నాం. 2017లో 96 రోడ్డు ప్రమాదాలలో వందమంది చనిపోయారు. రోడ్డు ప్రమాదాలు నివారించడం కోసం బ్రీత్‌ఎన్‌లైజర్ వాడుతున్నాం. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో, ఘర్షణలు జరుగుతున్న సమయంలో వాటిచేత సంబంధీకులను పరీక్ష చేస్తున్నాం. మద్యం తాగి వాహనాలు నడపరాదని వాహన చోదకులకు వివరిస్తున్నాం. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవు. 2017లో 12 హత్యలు జరిగాయి. 10 హత్యలకు వీటికి సంబంధించి మిస్టరీని ఛేదించి నిందితులను పట్టుకున్నాం. సాగర్ ప్రధాన రహదారిపై రేడియం స్టాఫర్స్ వేయించాం. వాటివల్ల రాత్రివేళ వాహనదారులు తమ లిమిట్ దాటి వాహనాలు నడపరు. వాహనాల వేగం కూడా తగ్గించుకుంటారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే తగు చర్యలు తీసుకుంటాం. ఇకనుంచి హైదరాబాద్ ప్రధాన రహదారిపై తరచూ వాహనాల తనిఖీ ఉంటుంది. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైన వారిపై 304 సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తాం. గున్‌గల్, ఆగాపల్లి, యాచారంలో బారికేడ్లు ఏర్పాటు చేశాం. ఆగాపల్లిలో సీసీ కెమెరాలున్నాయి. డివిజన్‌లో నేడు 230 సీసీ కెమెరాలుండగా, మరో 250 సీసీ కెమెరాలను దుకాణాల యజమానులు బిగించుకోడానికి ముందుకొచ్చారు. ఇటీవల ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బ్యాంకు చోరీ విషయంలో నిందితులను త్వరలో పట్టుకుంటాం. క్రైం విభాగం పోలీసులు ముమ్మరంగా నిందితుల కోసం గాలిస్తున్నారు. ఇటీవల ఆదిభట్ల పోలీసులు కరుడుగట్టిన విశ్వకర్మ (30) అనే దొంగను పట్టుకొని అతని నుంచి సుమారుగా రెండు కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. ఏడు చైన్ స్నాచింగ్ కేసులు నమోదు కాగా, 14 పగటి దొంగతనాలు, మరో 62 రాత్రివేళ చోరీలు జరిగాయి. మొత్తం కోటి 14 లక్షల సొత్తును దుండగులు కాజేయగా, కోటి ఒక లక్ష రూపాయల సొత్తును స్వాధీనం చేసుకున్నాం. ఇటీవల నల్లగొండ జిల్లా పరిధిలోని చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్‌స్నాచింగ్ చేసి తప్పించుకున్న మాజీ హోంగార్డు సురేష్‌ను చోరీ జరిగిన కొన్ని గంటల వ్యవధిలో మంచాల పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇతని నుంచి 15 తులాల బంగారం స్వాధీనం చేసుకున్నాం. 2017లో 2200 కేసులు నమోదయ్యాయి. మైనర్ అమ్మాయిలను ఎత్తుకెళ్లిన కేసులు 27 నమోదు చేశాం. మేడిపల్లిలో రాత్రివేళ గుప్తనిధుల కోసం తవ్వకాలు జరుపుతుండగా ముగ్గురు నిందితులను పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ప్రజలు సమాచారమందించడంతోనే నిందితులను పట్టుకోగలిగాం.

ఆధ్యాత్మికం



లింగం ఆకారంలో దేవాలయం (ఇన్‌సెట్‌లో) గర్భగుడిలోని లింగం

ఆధ్యాత్మికతకు నిలయం సంగమేశ్వరాలయం

▸ లింగం ఆకారంలో వెలుగొందుతున్న దేవాలయం

▸ దశాబ్దాల చరిత్ర కలిగిన వైనం

▸ శివదీక్షాధారణకు వేదికగా జిల్లా స్థాయిలో ఖ్యాతి

బషీరాబాద్ : వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ అనుబంధ గ్రామం నవాంద్గీ సమీపంలోని కాగ్నానది ఒడ్డున లింగం ఆకారంలో నిర్మించిన ఈ దేవాలయం ఆధ్యాత్మికతకు నిలయంగా వెలుగొందుతోంది. ఇక్కడి దేవాలయానికి స్థానిక ప్రజలు, భక్తులతో పాటుగా సరిహద్దు రాష్ట్రం కర్నాటక సమీప గ్రామాల భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. ఈ దేవాలయ ప్రాంగణంలో ప్రతి యేటా శివభక్తులు వందలాదిగా శివదీక్ష మాలధారణ చేపట్టడంతో శివనామస్మరణతో దేవాలయం, ప్రాంగణం మారుమ్రోగుతుంది. ప్రశాంత వాతావరణంలో ఉన్న ఈ ఆలయం ఆధ్యాత్మికత శోభను సంతరించుకొంటుంది. శివ దీక్షా మాలధారణ సమయంలో శివస్వాములు అనునిత్యం ఇక్కడే ఉంటూ శివనామస్మరణతో స్వామి కృపను పొందుతుండటంతో ఆలయం ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరొందుతోంది.

100 ఏళ్ల చరిత్ర ...

నవాంద్గీ గ్రామ సమీపంలోని కాగ్నానది ఒడ్డున దాదాపు 100 ఏళ్ల కిందట వ్యవసాయ పొలంలో శివలింగం బయటపడింది. గతంలో పక్కనే ఉన్న కాగ్నా నది ఉప్పొంగి ప్రవహించడంతో వరదకు పొలం మట్టి కొట్టుకుపోయి ఈ శివలింగం భూగర్భంలోంచి పైకి తేలడంతో ఒక భక్తుడు గమనించాడు. అక్కడే శివలింగన్ని స్థాపించి పూజలు చేయడం ప్రారంభించాడు. నాటి నుంచి ఆధిక సంఖ్యలో భక్తులు పూజలు చేయడం ప్రారంభించారు. అప్పట్లో కాగ్నా నదిలో సర్పం (పాము) స్నానం చేసి సూర్యాస్తమయానికి ముందు ఈ శివలింగం చుట్టూ ప్రదక్షిణ చేసి శివలింగానికి చుట్టుకుని ఉండేదని భక్తులు చెబుతుంటారు. మొదట్లో శివలింగం ఉత్తర దిక్కున ఉండేదని ఇప్పుడు తూర్పు దిక్కుకు చేరిందని స్థానికులు పేర్కొంటున్నారు. మహాశివరాత్రి పర్వదినాల్లో వేలాదిగా భక్తులు ఇక్కడి దేవాలయాన్ని సందర్శించి మొక్కులు తీర్చుకుంటారు.

2003 సంవత్సరంలో నవాంద్గీ గ్రామ పెద్దలు, గ్రామస్థులు కలిసి ఆలయాన్ని నూతనంగా నిర్మించారు. ఈ ఆలయం ధర్మకర్త నందకిషోర్ పర్తాని ఆధ్వర్యంలో గ్రామస్థులందరూ లింగం ఆకారంలో నిర్మించేందుకు చర్చించి విరాళాలు సేకరించుకుని, దాతల సహకారం తీసుకున్నారు. లక్షల రూపాయల వ్యయంతో కలిసికట్టుగా దేవాలయాన్ని శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఆలయంలో జైపూర్ నుంచి పార్వతీ, గణపతి, విగ్రహాలను, గుల్బర్గా నుంచి నందీశ్వరుడిని తీసుకువచ్చి ప్రతిష్ఠించారు. ఈ దేవాలయం సువిశాలమైన ఆహ్లాదకర ప్రాంతంలో ఉండటంతో ప్రతి రోజు భక్తులు ఇక్కడికి వచ్చి మొక్కులు తీర్చుకుని సేదతీరి వెళ్తుంటారు.

ఈ సంగమేశ్వరాయం శివాదీక్షామాలధారణ మహోత్సవానికి వేదికగా వెలుగొందుతోంది. గత 24 ఏళ్లుగా ఇక్కడి ఆలయ ప్రాంగణంలో భక్తులు శివ దీక్షలు చేపడుతున్నారు. ప్రతి యేటా మండల దీక్ష, అర్ధమండల దీక్షలు భక్తులు చేపడుతూ స్వామి కృపకు పాత్రులవుతున్నారు. ఈ కార్యక్రమానికి మునీంద్ర శివాచార్యస్వామి, కట్టిమని హీరెమఠ్ హల్‌కట్టి చేతుల మీదుగా మాలధారణ దీక్ష భక్తులు స్వీకరిస్తున్నారు.



పూజ చేస్తున్న శివస్వాములు

భక్తుల సంఖ్య పెరిగింది

నవాంద్గీ సంగమేశ్వరాయానికి భక్తుల సంఖ్య పెరిగింది. ప్రతి సోమవారం ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తాం. శివరాత్రి పర్వదినాల్లో ఆలయంలో నిత్యం పూజా కార్యక్రమాలు జరుగుతాయి. ఆరోగ్య సమస్యలు, సంతానం లేని వారు ఇక్కడి సమీప కాగ్నానదిలో నీట మునిగి లింగాన్ని దర్శించుకుంటే పిల్లలు పుడతారానే నమ్మకం భక్తుల్లో ఉంది.



– సిద్దయ్య స్వామి, ఆలయ పూజారి

ఈ ఆలయం మహిమగలది

ఈ ఆలయాన్ని దర్శించుకుంటే పాపాలు తొలగిపోతాయి. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన లింగం ఎంతో మహిమగలదిగా ఖ్యాతిగాంచింది. ఎంతో పవిత్రత, ఆధ్యాత్మికత కలిగిన ఈ ఆలయాన్ని మరింతగా అభివృద్ధిపర్చాల్సి ఉంది. మావంతుగా ఆలయాభివృద్ధికి కృషి చేస్తున్నాం.



– మాధవరెడ్డి, శివభక్తుడు, నవాంద్గీ

దినదినాభివృద్ధి చెందుతోంది

ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ, లింగం ఆకారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రశాంత వాతవరణంలో కాగ్నానది ఒడ్డున ఉన్న లింగేశ్వరుడిని దర్శించుకుంటే కష్టాలు దూరం ఆవుతాయనే నమ్మకం భక్తుల్లో అనాదిగా ఉంది. ఈ ఆలయానికి సీసీ రోడ్డును నిర్మించి మరింతగా తీర్చిదిద్దాలి. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలి.



– వేణు పట్వారీ, నవాంద్గీ

భక్తుల కోర్కెలు తీర్చే రామలింగేశ్వరుడు

కీసర : భక్తులు కోరిన కోర్కెలను తీర్చే కొంగు బంగారంగా సుప్రసిద్ధ శైవ క్షేత్రం మేడ్చల్ జిల్లా కీసరగుట్ట శ్రీ భవానీ శివదుర్గా సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం విరాజిల్లుతోంది. శ్రీరాముడు వనవాసం చేసే సమయంలో కేసరిగిరి క్షేత్రంపై చక్కటి ఆహ్లాదకరమైన వాతవరణం అనిపించడంతో పరమశివుడికి అభిషేకం చేసేందుకు స్వయంభూగా రాముడే మట్టి శివలింగం ప్రతిమను చేసి ప్రతిష్ఠించాడు. నగరానికి అతి చేరువగా ఉండటంతో భక్తులు అధిక సంఖ్యల్లో విచ్చేసి స్వామివారిని దర్శించుకుంటారు. ప్రతి యేటా ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ప్రభుత్వం నిర్వహిస్తుండగా, శ్రావణ, కార్తీక మాసాల్లో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. అదే విధంగా ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తోంది.



మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

ఉద్యోగపర్వం

● వెంకటేశ్వర్లు, మేడ్చల్ జిల్లా ఎస్టీయూ అధ్యక్షుడు



కీసర రూరల్ : రేషనలైజేషన్ పేరుతో బడుల మూసివేతను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. బడుల మూసివేతను ఎస్టీయూ వ్యతిరేకిస్తుంది. బడులను మూసి పేద విద్యార్థులకు ఉచిత విద్యను దూరం చేయడం సమంజసం కాదు. ప్రభుత్వ పాఠశాలలలో ప్రీప్రైమరీ తరగతులను ప్రారంభించి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి, విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. దీంతో విద్యార్థుల సంఖ్య పెరుగుతుంది. నమోదు శాతం తక్కువగా ఉందని పాఠశాలలను మూసి, భవిష్యత్తులో నమోదు శాతం పెరిగిన పక్షంలో తిరిగి ప్రారంభించాలంటే ఇబ్బందులు ఏర్పాడుతాయి. సంఖ్యను బట్టి పాఠశాలలను మూసేస్తే బడిబయట పిల్లల సంఖ్య పెరుగుతుంది. పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించి ప్రభుత్వ విద్యపట్ల తల్లిదండ్రులకు నమ్మకాన్ని కలిగించే దిశగా చర్యలు చేపట్టాలి. వెంటనే బడుల మూసివేత నిర్ణయాన్ని విరమించుకోవాలి.

ప్రజల శ్రేయస్సుకు సీఎం నిరంతరం కృషి

ఎమ్మెల్యే సంజీవరావు

వికారాబాద్ అర్బన్: ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ఆలోచిస్తున్నారని వికారాబాద్ ఎమ్మెల్యే బి. సంజీవ రావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని నియోజకవర్గంలోని 7 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని ప్రభుత్వం చూస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, దత్తు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం

యాలాల: కుటుంబ కలహాలతో ఓ విద్యార్థి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం రాత్రి యాలాల పోలీస్‌స్టేషన్ పరిధిలోని అక్కంపల్లి గ్రామంలో జరిగింది. ఎస్‌ఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అక్కంపల్లి గ్రామానికి చెందిన రాములు, అమృతమ్మ దంపతులకు ఇద్దరు కొడుకులు. పెద్దవాడైన అనిల్‌కుమార్ (17) తాండూరులోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. అనిల్ సక్రమంగా చదవడం లేదని తండ్రి రాములు మందలించాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన అనిల్ పొలంలో గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా అనిల్ మృతిచెందాడని ఎస్‌ఐ తెలిపారు. మృతుడి తల్లి అమృతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నాడు.

విద్యుదాఘాతంతో వ్యక్తికి గాయాలు

తలకొండపల్లి : మరమతుల కోసం స్తంభంపైకి ఎక్కిన విద్యుత్ కార్మికుడు కరెంట్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం తలకొండపల్లిలో జరిగింది. స్థానిక విద్యుత్ శాఖ ఏఈ రాకేశ్ గౌడ్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. తలకొండపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శంకర్‌నాయక్ కట్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధుల్లో భాగంగా సబ్‌స్టేషన్ పక్కనే ఉన్న రాంరెడ్డి రైస్‌మిల్లు ఆవరణలోని విద్యుత్‌స్తంభంపై ఉన్న ఇన్సులేటర్ పరికరం పాడవడంతో సరిచేసేందుకు శంకర్ స్తంభంపైకి ఎక్కాడు. ఆ సమయంలో ఆ లైన్‌లో వెళ్లే విద్యుత్ సరఫరాను నిలిపివేయకుండానే స్తంభం ఎక్కడంతో విద్యుత్ షాక్ గురై స్తంభం పైనుంచి పడి తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించినట్లు ఏఈ రాకేశ్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

మోమిన్‌పేట: మోమిన్‌పేటలో వ్యక్తి అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ సంఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మోమిన్‌పేట గ్రామానికి చెందిన షేక్ సికిందర్(34) వృత్తిరీత్యా డ్రైవర్. ఇతడు డిసెంబర్ 31న కొత్త సంవత్సర వేడుకలకు కేక్ తెస్తానని వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. అప్పటి నుంచి కుటుంబ సభ్యులు బంధువుల వద్ద ఎంత వెతికినా ఆచూకి లభించలేదు. సికిందర్ ఒంటిపై లైట్ గ్రీన్ షర్టు, బ్లూ కలర్ జీన్ ప్యాయింట్, బ్లాక్ కలర్ జాకెట్ ఉన్నాయి. అతని భార్య షబినాబేగం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రణయ్‌కుమార్ వివరించారు.

నర్సాయిపల్లిలో..

మాడ్గుల : మండలంలోని నర్సాయిపల్లి గ్రామానికి చెందిన కడారి రాములు (35) అదృశ్యమైనట్లు అతని సోదరుడు కడారి కర్నాకర్ గురువారం ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ గిరీశ్‌కుమార్ తెలిపారు. బుధవారం మాడ్గులకు వెళ్లిన రాములు తిరిగి నర్సాయిపల్లికి వచ్చాడు. ఆ తర్వాత కన్పించకపోవడంతో ఎక్కడ వెతికినా ఆచూకి లభ్యం కాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఐస్‌క్రీమ్‌లు అమ్ముడుపోక..

అనంతగిరి: అసలే చలికాలం. చలి పంజా విసురుతుంటే ఐస్‌క్రీంలకు గిరాకీ లేక అటు ఇటూ తిరిగి ఐస్‌క్రీమ్‌లు అమ్ముడుపోక ఓ చిరు వ్యాపారి అలసిపోయి ఐస్‌క్రీం బండిపై నిద్రపోతూ వికారాబాద్ పట్టణ శివారులోని బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద కనిపించాడు.



మాజీ మంత్రి సబితారెడ్డి తల్లి వెంకటమ్మకు నివాళి

● హాజరైన మాజీ హోంమంత్రి, మున్సిపల్ చైర్‌పర్సన్, కాంగ్రెస్ నాయకులు



సమాధి వద్ద నివాళులర్పిస్తున్న సబితారెడ్డి



చిత్రపటం నివాళులర్పిస్తున్న సబితారెడ్డి, కుటుంబ సభ్యులు

తాండూరు రూరల్: మాజీ హోం మంత్రి సబితాఇంద్రారెడ్డి తల్లి గొటిగ వెంకటమ్మ ప్రథమ వర్ధతి గురువారం తాండూరు మండలం కోటబాస్పల్లిలో జరిగింది. స్మృతి వనంలో వెంకటమ్మ సమాధి వద్ద మాజీ హోంమంత్రి సబితారెడ్డి, సోదరుడు, సిటి కేబుల్ ఎండీ నర్సింహారెడ్డి, సోదరి సద్గుణరెడ్డి, సబితారెడ్డి కుమారులు కౌశిక్‌రెడ్డి, కల్యాణ్‌రెడ్డి, శశికాంత్‌రెడ్డి, తనిష్క్‌రెడ్డిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంటి వద్ద వెంకటమ్మ చిత్ర పటానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సునితాసంపత్, మున్సిపల్ మాజీ చైర్మన్లు లక్ష్మారెడ్డి, విశ్వనాథ్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారా మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసాచారి, డాక్టర్ సంపత్‌కుమార్, రెడ్డి సంఘం ప్రతినిధి పటేల్ రాంరెడ్డి, సయ్యద్ షుకూర్, కౌన్సిలర్లు శ్రీనివాస్, లింగదళి రవి, ఉపాధ్యాయులు నాగప్ప, వెంకట్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సమాధి వద్ద నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

స్వామినాథన్ కమిషన్ నిర్ణయం ప్రకారమే గిట్టుబాటు ధర

● రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగారెడ్డి



మాట్లాడుతున్న జంగారెడ్డి

వికారాబాద్ అర్బన్: స్వామినాథన్ కమిషన్ సూచించిన ప్రకారం రైతుకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జంగారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం వికారాబాద్ జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సూచించిన విధంగా రైతు తను వేస్తున్న పంటకు అయిన ఖర్చును లెక్కలోకి తీసుకొని దానిపై 50 శాతం కలిపి గిట్టుబాటు ధర నిర్ణయిస్తే రైతు ఆత్మహత్యలు తగ్గుతాయన్నారు. అదే విధంగా పార్లమెంట్‌లో ప్రత్యేకంగా దీనిపై ప్రైవేటు బిల్లు ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లాలో అనేక మండలాల్లో పండ్ల తోటలు న్నాయన్నారు. పండ్ల తోటల రైతులను కాపాడేందుకు వికారాబాద్ కేంద్రంగా పండ్ల మార్కెట్ ఏర్పాటు చేయాలన్నారు. పత్తి ఉత్పత్తి తగ్గడానికి బీటీ 2, బీటీ 3 కారణమన్నారు. ఓ కంపెనీ బీటీ3 పత్తి సీడ్‌ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి లేకుండానే 15 లక్షల ఎకరాల్లో పంట సాగుకు విత్తనాలు సరఫరా చేయడం వల్ల రైతులు నష్టపోయారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విత్తన కంపెనీలపై ఆజామాయిషీ లేదన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం వికారాబాద్ జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడిగా ఉదాన్‌రావు భాస్కరయ్య, ఉపాధ్యక్షులుగా అంజయ్య, లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా గుండుమల్ల నర్సిములు, సహాయ కార్యదర్శులుగా మన్సూర్, బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యులుగా నర్సిములు రవి, రాములు, గుర్రపు నర్సిములు, గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డిలను ఎన్నుకున్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రత్యేక బృందం ఆరా

● మునిసిపల్ అధికారులకు తెలవకుండా పర్యటన
● చైర్మన్, కమిషనర్‌తో మాట్లాడిన ప్రత్యేక బృందం
● వివరాలు గోప్యంగా ఉంచిన బృందం సభ్యులు



రికార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారుల బృందం

వికారాబాద్ అర్బన్: స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా కేంద్ర బృందం గురువారం వికారాబాద్ పట్టణంలో పర్యటించింది. ప్రత్యేక బృందం ఉదయమే వికారాబాద్ పట్టణానికి చేరుకుని మునిసిపల్ అధికారులకు కూడా తెలియకుండా వార్డుల్లో పర్యటించి ప్రజాభిప్రాయం సేకరించారు. ఉదయం 9.30 గంటలకు అనంతగిరిపల్లిలో పర్యటించి ప్రజలతో మాట్లాడారు. అక్కడి నుంచి పట్టణంలోని వివిధ వార్డుల్లో పర్యటించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం గురించి ఎంత మందికి తెలుసనే విషయాన్ని పట్టణ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మునిసిపల్ బడ్జీ యాప్‌ను ఎంత మంది వినియోగిస్తున్నారు, బడ్జీ యాప్ ద్వారా పంపించే సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నారా అనే విషయమై వారు ప్రజలతో చర్చించారు. మునిసిపల్ కార్మికులు ఇంటింటికి వచ్చి చెత్తను సేకరిస్తున్నారా, లేదా, పారిశుద్ధ్యం పనులు ఎలా చేపడుతున్నారనేది కూడా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పనుల తనిఖీపై ప్రభుత్వం నిర్దేశించిన ప్రశ్నావళి ఆధారంగా ప్రజల అభిప్రాయాలను రాబట్టగలిగారు. మధ్యాహ్నం మునిసిపల్ కార్యాలయానికి చేరుకున్న ప్రత్యేక బృందం అధికారులు రవీందర్, మాణిక్యం మునిసిపల్ చైర్మన్ సత్యనారాయణ, కమిషనర్ సత్యనారాయణరెడ్డిలతో వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు వివిధ రికార్డులను పరిశీలించారు. మీడియా పలకరించే ప్రయత్నం చేయగా, తాము ఎలాంటి వివరాలు చెప్పలేమని, స్వచ్ఛ సర్వేక్షణ్ పనులకు సంబంధించిన రికార్డులను శుక్రవారం మునిసిపల్ కార్యాలయంలో పరిశీలించనున్నట్లు తెలిపారు. వికారాబాద్ మునిసిపాలిటీకి కేటాయించిన 4 వేల మార్కుల్లో ఏయే అంశానికి ఎన్ని మార్కులు వేయవచ్చనేది వారు ఇప్పటికే ఓ అంచనాకు వచ్చినట్లు తెలిసింది. ఈ సందర్భంగా వారి వెంట డీఈ సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

పరిగి



సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండల పరిధిలోని చౌడాపూర్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని 70 మంది ఉపాధ్యాయులను గురువారం గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరుణం ప్రహ్లాద్‌రావు, డీసీఎమ్మెస్ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, ఎంఈవో అబీబ్‌హైమద్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఉమాపతిరెడ్డి, టీఎంటీయూ నాయకులు వెంకటయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు. - కులకచర్ల

అడ్రస్ లేని గ్రామజ్యోతి



కులకచర్ల చౌరస్తా సమీపంలో మురుగు కాలువ

నిధుల కొరతతో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు

కులకచర్ల: రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మన ప్రణాళిక గ్రామజ్యోతి పథకాన్ని ప్రారంభించింది. ఆయా శాఖల అధికారులు సమావేశాలు నిర్వహించి గ్రామ పంచాయతీల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పన, రహదారులు, డ్రైనేజీ నిర్మాణాలు తదితర పనులను కోట్లాది రూపాయల నిధులతో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. నేటికి నిధుల కోసం ఆశగా ప్రజా ప్రతినిధులు ఎదురు చూస్తున్నారు. రెండేళ్ల గడిచినా ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోకగా మన ఊరు-మన ప్రణాళిక గ్రామజ్యోతి పథకం ఊసెత్తడం లేదు. గ్రామాల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా మారింది. మండలంలో మహబూబ్‌నగర్ జిల్లాలో విలీనమైన ఐదు గ్రామాలతో 29 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గతంలో కేంద్రం నిధులు బీఆర్‌జీఎఫ్, రాష్ట్రం ఎస్ఎఫ్‌సీ నిధులు వచ్చేవి. ఈ నిధులతో గ్రామాభివృద్ధి పనులు చేపట్టేవారు. బీఆర్‌జీఎఫ్ నిధులు రావడం పూర్తిగా నిలిచిపోయాయి. ప్రస్తుతం జనాభా ప్రతిపాదికన 14వ ఆర్థిక సంఘం నిధులు మంజూరవుతున్నాయి. వీటిలో 30 శాతం విద్యుత్ బిల్లులకు చెల్లించాల్సి ఉంది. మిగతా నిధులు వీధి లైట్లు, తాగునీరు, పారిశుధ్యం, సిబ్బంది వేతనాలు, పంచాయతీల నిర్వాహణకే సరిపోతున్నాయి.

అధ్వానంగా పారిశుధ్యం...

గ్రామాల్లో పారిశుధ్యం లోపించింది. గ్రామాల్లో అంతర్గత రహదారులు, డ్రైనేజీల వ్యవస్థ అధ్వానంగా మారాయి. నిధుల కొరతతో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణాలకు నోచుకోవడం లేదు. చాలా గ్రామాల్లో మురుగు కాలువలు లేకపోవడంతో మురుగు, వర్షం నీరు రహదారులపై ప్రవహిస్తుంది. దీంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. సర్పంచ్‌లుగా గెలిచి నాలుగేళ్ల గడిచినా ఇప్పటికీ గ్రామాల్లో అభివృద్ధి పెద్దగా కనిపించకపోవడంతో ప్రజా ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి చేయలేకపోతున్నాం



ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీలకు నిధులు నిలిచిపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయలేకపోతున్నాం. గతంలో బీఆర్‌జీఎఫ్, ఎస్ఎఫ్‌సీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాం. ప్రస్తుతం నిధుల లేమితో పనులు నిలిచిపోయాయి. 14వ ఆర్థిక సంఘం నిధులు విద్యుత్ బిల్లులు, తాగునీరు, పారిశుధ్యం, సిబ్బంది వేతనాలకే సరిపోతున్నాయి. - సంధ్యారాణి, సర్పంచ్ ముక్తవెంకటాపూర్

పంచాయతీ రికార్డులు అందుబాటులో ఉండాలి: ఎంపీడీవో

కులకచర్ల: పంచాయతీ రికార్డులు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో సయ్యద్ తారిక్ అన్వర్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని లింగంపల్లి పంచాయతీలో రికార్డులు పరిశీలించి మాట్లాడారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. రికార్డులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల పని తీరు అభినందినియమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగమ్మ పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి'

కులకచర్ల: ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ఎంఈవో అబీబ్‌హైమద్ తెలిపారు. గురువారం కులకచర్ల ఆముదాలగడ్డ ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలోని రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనుమతులు లేకుండా ఉపాధ్యాయులు గైర్హాజరైతే చర్యలు తీసుకుంటామన్నారు. రోజువారిగా రికార్డులు నమోదు చేయాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు కృష్ణయ్య పాల్గొన్నారు.

మురుగు కాలువల నిర్మాణ పనులు ప్రారంభం

పరిగి: మురుగు కాలువ నిర్మాణంతో పారిశుధ్య నిర్వహణ మెరుగవుతుందని టీఆర్ఎస్ యువజన నాయకులు కె.మహేష్‌రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్.ఆంజనేయులు అన్నారు. గురువారం పరిగి పట్టణ కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ కార్యాలయ సమీపంలోని కాలనీలో వార్డు రూ. 5లక్షల ఎమ్మెల్సీ నిధులతో మురుగు కాలువ నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు మీర్‌మహ్మద్, రవికుమార్, విజయ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

పూడూరు: ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని శ్రీసాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఏఎస్ నారాయణ అన్నారు. గురువారం పూడూరు గేటు సమీపంలో గల శ్రీసాయి ధ్యాన మందిరంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి అక్కడికి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 160మందికి పైగా రోగులు హాజరయ్యారు.

నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం మొండివైఖరి

జిల్లా బీజేపీ అధ్యక్షుడు కరుణం ప్రహ్లాద్‌రావు



రిలే దీక్షలో మాట్లాడుతున్న ప్రహ్లాద్‌రావు

కులకచర్ల: నిరుద్యోగ యువకుల పట్ల తెలంగాణ ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తుందని వికారాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు తెలిపారు. గురువారం కులకచర్ల చౌరస్తాలో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యపై రిలే దీక్ష చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకోవడం లేదన్నారు. లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా వాటి ఊసేలేదన్నారు. ఎంతో మంది నిరుద్యోగ యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నా ప్రభుత్వం వారి పట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని ఆరోపించారు. యువతతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి యువతే సరైన గుణపాఠం నేర్పుతుందన్నారు. వెంటనే ఆయా శాఖలలో ఉన్న ఉద్యోగాలు భర్తీ చేసి ఉద్యోగ సమస్య పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మనాపూర్ వెంకటయ్యగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కాటన్‌పల్లి అంజిలయ్య, లక్ష్మీనారాయణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గుడాల రవి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కేశవులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు సురేందర్‌గౌడ్, మైపాల్, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కర్ల వెంకటేష్, మల్లేష్, లాలయ్య, రామకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

120 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న ఎంఈవో

కులకచర్ల: స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయం అని ఎంఈవో అబీబ్‌హైమద్ తెలిపారు. గురువారం స్థానిక బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలో సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు పాల్గొని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి 120 మందికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, పుష్పగిరి కంటి ఆసుపత్రి వారు వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ చైర్ పర్సన్ డీఆర్ రావు మాట్లాడుతూ, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, చందర్, పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యాబోధనతో పాటు దేశభక్తిని పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు, ఎంఈవో అంజిలయ్య, తపస్ జిల్లా అధ్యక్షుడు జాక వెంకటేశంలు అన్నారు. గురువారం పరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నంబర్-1లో టీపీయూఎస్ క్యాలెండర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో తపస్ జిల్లా కార్యదర్శి మహేంద్ర బహదూర్, జంగయ్య, చంద్రమౌళి, సంతోష్, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, బీజేపీ జిల్లా కార్యదర్శి రాంచందర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి హరిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు. - పరిగి



ఇంటికో మరుగుదొడ్డి తప్పనిసరి: ఎంపీడీవో

దోమ: ప్రతి ఇంటికో మరుగుదొడ్డి నిర్మించుకొని స్వచ్ఛత పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో ప్రత్యూష అన్నారు. గురువారం మండల పరిధిలోని బాసుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మరుగు దొడ్లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో బహిరంగ మల,మూత్ర విసర్జన చేయడం వల్ల అంటు వ్యాధుల బారిన పడే అవకాశం ఉందన్నారు. మరుగు దొడ్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం రూ.12 వేల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో సూపరిండెంట్ హరినాథ్‌గౌడ్, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

రాకంచర్లను పంచాయతీగా మార్చాలని వినతి

పూడూరు: రాకంచర్ల గ్రామాన్ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ గ్రామస్థులు గురువారం పూడూరు ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్ వరలక్ష్మీకి, జిల్లా డీఆర్‌వో సంధ్యారాణికి వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. పూడూరులో గ్రామ మాజీ సర్పంచ్ జె.శ్రీనివాస్, రాకంచర్ల ఆలయ కమిటీ చైర్మన్ జె.నర్సిములు మాట్లాడుతూ, తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన రాకంచర్ల 3 కిలోమీటర్ల దూరంలో ఉండటం చేత ఆయా పనుల నిమిత్తం అక్కడికి వెళ్లేందుకు మా గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు బీక్యానాయక్, జంగయ్య, రవి, రాజు, కిష్టయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

'ఏఈఈపై దాడిచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి'

పరిగి: నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలో పంచాయతీ రాజ్ ఏఈఈ పై దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని తెలంగాణ పంచాయతీరాజ్ ఇంజనీర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు అంజయ్య, తాలుక కార్యదర్శి ఆడెపు రాజులు గురువారం పరిగిలో డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న పంచాయతీ అధికారిపై అమ్రాబాద్ మండ పరిధిలోని తిర్మలాపూర్ గ్రామ సర్పంచ్ భర్త అకారణంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈలు శ్రీనివాస్, మధు, వెంకటరమణ పాల్గొన్నారు.



మండల పరిధిలోని పాంబండ దేవాలయంలో గురువారం భక్తులు పెద్ద ఎత్తున శివమాలలు ధరించారు. - కులకచర్ల

ఎక్సైజ్ ఎస్సైకి ప్రతిభా అవార్డు

కొడంగల్: గుడుంబా, కల్తీ కల్లు నివారణలో ఉద్యోగ రీత్యా చురుకైన పాత్రను పోషించిన ఎస్సై షాకీర్‌అహ్మద్‌కు అరుదైన గౌరవం లభించింది. గురువారం హైదరాబాద్‌లో ప్రతిభా అవార్డును ఎక్సైజ్ శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అకున్‌సబర్వాల్ చేతుల మీదుగా అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం గుడుంబా, కల్తీకల్లు నివారణలో షాకీర్ ప్రతిభా అవార్డును అందుకోవడం అభినందనీయమని తోటి సిబ్బంది తెలిపారు.



నీటి జాడేది

- అడుగంటిన భూగర్భ జలాలు
- ఆందోళనలో వేరుశనగ రైతులు



ఆగి.. ఆగి పోస్తున్న బోర్లు

బొంరాస్‌పేట్: వేరుశనగ రైతులకు భూగర్భ జలాలు ఇంకిపోవడం శరఘాతంగా మారింది. బొంరాస్‌పేట్ మండల పరిధిలో రైతులు అనేక మంది భూగర్భ జలాలు ఇంకిపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ఈ వర్షాకాలం చివరి దశలో కురిసిన భారీ వర్షంతో అప్పట్లో బోర్లలో నీరు పుష్కలంగా వచ్చి చేరింది. వర్షాకాలం ముగిసిన తర్వాత బోరు బావులన్నీ ఒక్కొక్కటిగా అడుగంటిపోతున్నాయి. సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు రైతులు భూమిలోకి బోర్లు వేసి బుగ్గిపాలు అవుతున్నారు. మండల పరిధిలోని బొంరాస్‌పేట్‌తో పాటు మెట్లకుంట, మహంతీపూర్, జానకంపల్లి, నాగిరెడ్డిపల్లి, బురాన్‌పూర్ తండాల్లో రైతులు పెద్ద ఎత్తున వేరుశనగ పంటను సాగు చేశారు. గతంలో ఒక బోరు 8 నుంచి 12 స్పింక్లర్ల వరకు నీటిని అందించేది. ఇటీవల నెల రోజుల నుంచి బోర్లలో నీటి మట్టం తగ్గిపోవడంతో నీరందించే బోర్లన్నీ పూర్తిగా ఎండిపోతున్నాయి. రెండు, మూడు తడుల్లో వేరుశనగ రైతులు బయటపడే అవకాశం ఉంది. ఈ చివరి దశలో బోర్లలో నీరు ఇంకిపోవడంతో పంటలన్నీ ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

ఫలితం ఇవ్వని 24 గంటల విద్యుత్

ప్రభుత్వం రైతులను ఆదుకునే ఉద్దేశంతో నూతన సంవత్సరానికి రెండు రోజుల ముందే 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తుంది. రైతుల మేలు కోరినా ఫలితం కనిపించడం లేదు. బోర్లలో నీటి మట్టం అడుగంటిపోవడంతో ఎంత విద్యుత్‌ను సరఫరా చేసినా ఫలితం లేకపోతుంది. ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోరి విద్యుత్‌ను సరఫరా చేసినా భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో బోర్లలో నీటి చుక్క రావడం గగనమైంది. ఉన్న పంటలను కాపాడుకునేందుకు రైతులు నీటి బుడగ వేటలో తమ సంసారాలను పణంగాపెడుతున్నారు. పంటలను కాపాడుకోవాల్సిన చివరి సమయంలో ఒక్కో రైతు 2 నుంచి 3 బోర్లను వేయిస్తున్నారు. గత కొంత కాలంగా మండల వ్యాప్తంగా బోర్లను 200 ఫీట్ల లోతు వరకు వేయించేవారు. ఇటీవల ఇంకిపోతున్న నీటి బుడగ కోసం 500 ఫీట్ల లోతు వరకు బోర్లను తవ్వుతున్నారు. ఈ క్రమంలో నీరు రాక కొంత మంది రైతులు ఆర్థికంగా చితికిపోయి కష్టాల ఊబిలోకి దిగజారిపోతున్నారు. ఇప్పటికైనా భూగర్భ జలాలు పెంచే విధంగా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది.



స్ప్రింక్లర్ల సహాయంతో సాగుచేసిన వేరుశనగ

50 శాతం సబ్సిడీతో జింక్ సల్ఫేడ్ పంపిణీ



కొడంగల్: రైతులు వ్యవసాయ పంటల సాగులో వినియోగించే జింక్ సల్ఫేడ్‌ను 50 శాతం సబ్సిడీతో అందించనున్నట్లు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వినయ్‌కుమార్, ఏవో బాలాజీప్రసాద్ తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ జింక్ సల్ఫేడ్ ధర రూ.196కు 10 కేజీలు పొందవచ్చునని పేర్కొన్నారు. ఆసక్తి గల రైతులు పాసుపుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. దీంతో పాటు రబీలో వరి పంట సాగు చేసే రైతులు శీతాకాలంలో నారుమడులను తట్టుకునేందుకు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలను పాటించాలన్నారు.

దౌల్తాబాద్‌లో..

దౌల్తాబాద్: రాయితీపై జింక్ సల్ఫేడ్‌ను సరఫరా చేస్తున్నట్లు ఏవో వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2.50 టన్నుల జింక్ సల్ఫేడ్ అందుబాటులో ఉందన్నారు. ఆసక్తి గల రైతులు 50 శాతం రాయితీపై జింక్ సల్ఫేడ్‌ను పొందవచ్చు అని తెలిపారు. ఒక్కో రైతుకు 20 కేజీలు అందించనున్నట్లు తెలిపారు. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు పుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్ తీసుకురావాలని కోరారు.

'లబ్ధిదారుల వివరాలు అందించాలి'

కొడంగల్: రేషన్ దుకాణాలకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను శనివారం జిల్లా కేంద్రంలోని డీఎస్‌వోకు సంబంధిత డీలర్ల సంఘం నాయకులు అందించాలని పూరి శేఖర్, భాస్కర్, నారాయణరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులకు సంబంధించిన ఆధార్, అకౌంట్, ఫోన్ నెంబర్‌తో పాటు డీలర్‌లకు సంబంధించిన నియామక పత్రాలను అందించాలని కోరారు. గ్రామాల్లో లబ్ధిదారుల నుంచి వివరాలు సేకరించి నివేదికలు తయారు చేయాలన్నారు.

'రోడ్డు సౌకర్యం కల్పించాలి'

కొడంగల్ : మండల పరిధిలోని రుద్రారం గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం ఉప్పర్‌పల్లి గ్రామానికి వెళ్లాలంటే రోడ్డు అధ్వానంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని గ్రామస్థులు తుల్జప్ప, వెంకటయ్య, అయ్యప్ప, రాంనాయక్ తదితరులు ఆదివారం ఆంధ్రజ్యోతితో వివరించారు. మండల కేంద్రానికి 22 కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామానికి రావాలంటే టేకుల్‌కోడ్ నుంచి 3 కిలో మీటర్లు, రుద్రారం నుంచి 4 కిలో మీటర్ల మేర నడిచి రావాల్సి వస్తుందని వాపోయారు. టేకుల్‌కోడ్ మీదుగా ఉన్న రోడ్డు కంకర తేలి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో తేలిక పాటి వర్షానికి సైతం బురదమయంగా మారి ద్విచక్రవాహనాలను వేరే గ్రామంలో పెట్టి కాలినడకన వెళ్లాల్సి వస్తుందన్నారు. గ్రామంలో అంతర్గత రోడ్లు, తాగునీటి ఇబ్బందులు ఉన్నాయని గ్రామస్థులు వివరించారు. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్, ఉన్నతాధికారులు స్పందించి గ్రామానికి రోడ్డు సౌకర్యం తోపాటు మౌలిక వసతులను కల్పించాలని కోరుతున్నారు.



కంకర తేలిన ఉప్పర్‌పల్లి రోడ్డు

శబరికి తరలిన అయ్యప్పస్వాములు



ఇరుముడులతో శబరికి బయలుదేరిన అయ్యప్పస్వాములు

కొడంగల్ : నిత్య పూజలతో 41 రోజుల పాటు నియమ, నిష్టలతో మాలాధారణ చేసిన అయ్యప్పస్వాములు శబరికి బయలుదేరి వెళ్లారు. గురువారం స్థనిక మహాదేవుని ఆలయ ప్రాంగణంలో ఘనంగా అయ్యప్ప ఇరుముడి మహోత్సవం కొనసాగింది. పట్టణానికి చెందిన గురుస్వామి ఉమాపతిగౌడ్, పాండురంగం గురుస్వాములు శబరిమలకు బయలుదేరుతున్న అయ్యప్పలకు ఇరుముడిని కట్టి యాత్రకు సాగనంపారు. ఈ సందర్భంగా ఆలయంలో మహాదేవుడికి అయ్యప్పలు పంచామృతాభిశేకం, బిల్వార్చన, అష్టోత్తర శతనామవాళి, రుద్రాభిషేకం నిర్వహించి ఇరుముడి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి రోజూ నియమ నిష్టలతో పూజలు నిర్వహిస్తూ 41 రోజుల తర్వాత స్వాములు శబరికి తరలి వెళ్లడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాదాభివందనం చేశారు. శబరి యత్రకు తరిలిన స్వాములకు అయ్యప్ప భక్తుడు పృధ్వీరాజ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తరలి వెళ్లిన వారిలో నర్సిరెడ్డి, రత్నం, రమేశ్, ప్రసాద్, నరేందర్, ఆనంద్, ప్రభాకర్, శేఖర్, రాఘవేంద్ర ఉన్నారు.

మహిళా విద్యకు పునాదివేసిన

వీరవనిత సావిత్రీబాయి పూలే



సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

కొడంగల్: భారతదేశంలో మొట్టమొదటి సారిగా మహిళా విద్యకు పునాది వేసిన వీర వనిత సావిత్రీబాయి పూలే అని బీసీ సంఘం నియోజకవర్గ ప్రధన కార్యదర్శి గడ్డం వెంకటేష్ అనాన్నరు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక బీసీ బాలుర, బాలికల వసతిగృహంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సావిత్రీబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మొదటి భారతీయ మహిళ అక్షరాస్యురాలు, ఉపాధ్యాయురాలిగా, రచయిత్రిగా పేరుగాంచారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు సయ్యద్ శుకూర్, రవికుమర్, సర్ధర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా శివదీక్ష మాలధారణ



బషీరాబాద్ : మండలంలోని నవాంద్గి సంగమేశ్వరాలయం ఆవరణలో జరిగిన మండల శివదీక్ష మాలాధారణ కార్యక్రమం గురువారం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమానికి కర్ణాటక రాష్ట్రం హల్‌కటి మునీంద్రాచార్య(గురువు) హాజరై శివస్వాములకు మాలాధారణ చేశారు. మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన చిన్న, పెద్ద తేడా లేకుండా భక్తులు తరలి వచ్చి మండలి శివ మాలాధారణను స్వీకరించారు. 71మంది శివస్వాములు మాలాధారణ స్వీకరించారు. అనంతరం శంభుస్వామి శివ మాలాధారణ స్వాములకు అన్నదానం చేశారు. మాలాధారణ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒకేరోజు 455 మంది శివదీక్షలు

తాండూరు : పట్టణంలోని శ్రీభావిగి భద్రేశ్వరస్వామి ఆలయంలో గురువారం మండల దీక్ష కార్యక్రమంలో ఒకేరోజు 455 మంది శివదీక్షలు చేపట్టారు. మహాంతయ్యస్వామి దీక్షాపరులకు శివ మాలలు వేశారు. మండల దీక్షలో భాగంగా 41 రోజులపాటు శివస్వాములు శివదీక్షను చేపడతారు.

వికారాబాద్

వికారాబాద్ - అనంతగిరి - మర్పల్లి - మోమిన్‌పేట
ధారూరు - బంట్వారం - నవాబుపేట



మండల పరిషత్ సూపరింటెండెంట్‌గా విజయలక్ష్మి

ధారూరు : మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా జి.విజయలక్ష్మి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ కలెక్టరేట్‌లో గిరిజన సంక్షేమ శాఖలో పారెన్ సర్వీసులో అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పనిచేసి ఇటీవల రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో రిపోర్ట్ చేశారు. ఆమెకు ధారూరు మండల పరిషత్ సూపరింటెండెంట్‌గా నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈవో ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు ఆమె మండల పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధుల్లో చేరారు.

రుణం కోసం ఎదురుచూపులు

- సకాలంలో చెల్లించినా మంజూరులో జాప్యం
- ధారూరు ఎస్‌బీఐ చుట్టూ తిరుగుతున్న ఐకేపీ అధికారులు, సంఘాలు
- ఆందోళన వ్యక్తం చేస్తున్న సభ్యులు

ధారూరు : సకాలంలో రుణాలు చెల్లించిన మహిళా పొదుపు సంఘాలకు ధారూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు రుణాలు మంజూరు చేయకుండా జాప్యం చేస్తూ బ్యాంకు చుట్టూ

ఆరు నెలలుగా తిరుగుతున్నాం

ధారూరు ఎస్‌బీఐలో మేము తీసుకున్న రుణాన్ని చెల్లించి ఆరు నెలలు పూర్తయింది. మా సంఘానికి రుణం మంజూరు చేయాలని బ్యాంకు చుట్టూ ఆరు నెలలుగా తిరుగుతున్నా బ్యాంకు అధికారులు రుణం మంజూరు చేయటం లేదు. బ్యాంకులో మేనేజర్ లేనందున సంఘాలకు రుణాలు ఇవ్వటం కుదరదని చెబుతున్నారు.

-శ్రీ అనంతపద్మనాభ మహిళా పొదుపు సంఘం సభ్యులు, ధారూరు



రుణం మంజూరు కోసం తిరుగుతున్న శ్రీ అనంత పద్మనాభ పొదుపు సంఘం సభ్యులు

తిప్పుకుంటున్నారని సంఘాల సభ్యులు మండిపడుతున్నారు. మహిళా సంఘాలకు రుణాలిప్పించే ఐకేపీ అధికారులు ఈ బ్యాంకు తీరుపై విసుగుచెంది తలలు పట్టుకుంటున్నారు. నెల నెల పొదుపులు, రుణాల వాయిదాలను సక్రమంగా చెల్లించి రుణాలను పూర్తిగా చెల్లించిన సంఘాలు రెన్యూవల్ కోసం చెప్పులరిగేలా తిరుగుతున్నా ఫలితం లేకుండాపోతుంది. గత 18 నెలలుగా సంఘాలకు బ్యాంకు నుంచి రుణాల మంజూరు ప్రక్రియ నిలిచిపోవటంతో సంఘాల సభ్యులు తీవ్ర అసంతృప్తి, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మిగతా పొదుపు సంఘాలు రుణాల వాయిదాలను చెల్లించేందుకు వెనుకంజ వేయటం వల్ల సంఘాలు మొండి బకాయిలు కిందకు చేరుతున్నాయి. కొత్త సంఘాలుగా ఏర్పడి పొదుపులు చేసుకున్నవారికి కూడా రుణాలు మంజూరు చేయకుండా బ్యాంకు అధికారులు మొండి చెయ్యి చూపుతున్నారని సంఘాల సభ్యులు వాపోతున్నారు. కాగా గతంలో లక్షలాది రూపాయలు రుణాలు పొంది వివిధ రకాల యూనిట్లను నెలకొల్పి వ్యాపారాలు నిర్వహించి బ్యాంక్‌కు సకాలంలో వడ్డీతో సహా లక్షలాది రూపాయల రుణాలను చెల్లించినా బ్యాంకు అధికారులు రుణాల రెన్యూవల్ చేయకుండా సతాయిస్తున్నారని సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు.

బ్యాంకు సహకరించడం లేదు



ధారూరు ఎస్‌బీఐలో మహిళా పొదుపు సంఘాలకు రుణాల రెన్యూవల్, కొత్త సంఘాలకు రుణాల మంజూరులో అధికారులు సహకరించటం లేదు. సకాలంలో రుణాలు చెల్లించినా సంఘాలకు కూడా తిరిగి రుణాలు మంజూరు చేయకుండా సతాయిస్తున్నారు, బ్యాంకు మేనేజర్ లేరనే సాకుతో గత 18 నెలలుగా రుణాల మంజూరును బ్యాంకు నిలిపివేసింది.

- దేవయ్య, ఐకేపీ ఏపీఎం, ధారూరు

నవాబుపేట ఎస్ఐగా నాగేశ్



నవాబుపేట : నవాబుపేట ఎస్ఐగా నాగేశ్ గురువారం బాధ్యతలు చేపట్టారు. నవాబుపేటలో ఎస్ఐగా విధులు నిర్వహించిన రవికుమార్ కొడంగల్‌కు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ధారూరు : మండల కేంద్రంలో గురువారం మండల పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను గోడ పత్రికను ఎంపీపీ ఉమా పార్వతి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు.

ఆయుత ధర్మదీక్ష పోస్టర్ విడుదల

ధారూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ ఉమాపార్వతి ఆయుత ధర్మ దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. పాత పెన్షన్ సాధన ఉద్యమంలో భాగంగా ఈనెల 7న గజ్వేల్‌లో తలపెట్టిన ఆయుత ధర్మ దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్ఈయూ సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాబుసింగ్, సూపరింటెండెంట్ జి.విజయలక్ష్మి, పీఆర్‌టీయూ, టీఎస్‌సీపీఎస్ఈయూ సంఘాల నాయకులు సతీష్‌కుమార్, మల్లికార్జున్, బాలయ్య, వెంకటయ్య, ఎన్.ధన్‌రాజ్, శ్రీనివాస్, క్రిష్ణమూర్తి, జలీల్, రాఘవేందర్, మహేందర్, గోవర్ధన్‌రెడ్డి, సుదర్శన్, అర్చన, మాణిక్యంలు పాల్గొన్నారు.

'వివేకానంద ఆశయ సాధనకు కృషిచేయాలి'



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి

మర్పల్లి : వివేకానంద ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని మర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నర్సింహారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు జరుపుకున్నారు. వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థులకు క్రీడాపోటీలు నిర్వహించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు శ్రీశైలం, మధుకర్, గిరీష్, బాల్‌రాజ్, శేఖర్, రవీందర్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే ఆయువు పట్టు

పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి



ఇబ్రాచిట్టంపల్లిలో కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు

మోమిన్‌పేట : కాంగ్రెస్ పార్టీకి గ్రామాల్లో కార్యకర్తలే ఆయువు పట్టు లాంటివారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.నర్సింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఇబ్రాచిట్టంపల్లి, గోవిందాపూర్ గ్రామాల్లో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు కృషిచేయాలన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ఎంతో ప్రజాధరణ ఉందని, కార్యకర్తలు నిర్లక్ష్యం చేయవద్దని ఆయన సూచించారు. అంతకు ముందు ఇబ్రాచిట్టంపల్లి, గోవిందాపూర్ గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఆ గ్రామ కమిటీల అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రైతు, యూత్ అధ్యక్షులుగా చందర్‌నాయక్, గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్ ఖాజామియా, జైపాల్, నాగరాజు, సుభాష్, రాములు, గోవింద్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శంకర్, గోవిందాపూర్ సర్పంచ్ పోచయ్య, మండల యువజన నాయకులు వెంకట్, పార్టీ నాయకులు పాండునాయక్‌లు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దుకు కృషి

ఎంపీపీ నిఖితారెడ్డి

మోమిన్‌పేట : ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానం రద్దు చేసేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఎంపీపీ నిఖితారెడ్డి హామీ ఇచ్చారు. గురువారం టీయూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఉపాధ్యాయులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శాయశక్తుల కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నిఖితారెడ్డి

జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు శంకర్, ఎంఈవో శంకర్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు దేవ్యానాయక్, సమ్మయ్య, రమేష్, రాజుకుమార్, గోపాల్, ఎస్టీవో గణేష్, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీటిని సంరక్షించుకునే మార్గాలను అనుసరించాలి

వ్యవసాయాధికారి రవినాథ్

ధారూరు : రైతులు పొల్లాల్లో నీటి సంరక్షించుకునే మార్గాలను అనుసరించాలని రాజేంద్రనగర్ రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి రవినాథ్ తెలిపారు. మండల పరిధిలోని మైలారం గ్రామంలో గురువారం ప్రధానమంత్రి సించాయ్ యోజన, ఆత్మ పథకాల కింద ఏర్పాటుచేసిన రెండు రోజుల రైతు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రానున్న రోజుల్లో నీరు దొరకటం క్లిష్టతరమని, రైతులు భూగర్భ జలాలను పెంచుకునేందుకు ప్రయత్నించాలని ఆయన సూచించారు. మెట్ట వ్యవసాయ సాగులో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను పండించే విధానాలను అవలంభించాలని ఆయన తెలిపారు. కాగా రెండో రోజు క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా తరిగోపుల గ్రామంలోని రైతులు రామకృష్ణ, జంగారెడ్డి పొలలాను రైతులతో కలిసి అధికారులు పరిశీలించారు. ఈ రైతుల పొలాల్లో నిర్మించుకున్న ఫారం ఫండ్‌లను వారు పరిశీలించి వీటి ఉపయోగం గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి లావణ్య, మండల ఏఈవో హరిప్రసాద్ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న టీయూటీఎఫ్ నాయకులు

బంట్వారం : మండల కేంద్రంలో గురువారం స్థానిక ఎంపీపీ సుజాత, పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్, ఎంపీటీసీ ప్రవీన్ కుమార్, టీయూటీఎఫ్ మండల అధ్యక్షుడు సుదర్శన్, స్థానిక సర్పంచ్ చంద్రకళ, టీయూటీఎఫ్ నాయకులు అందరూ కలిసి టీయూటీఎఫ్ మండల శాఖ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జనవరి 7న జరిగే ధర్మాదీక్షకు టీయూటీఎఫ్ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయా లని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, వెంకటయ్య, బందయ్య, కుమార్, సంధ్య, విజయ, రాధిక, దిలీప్‌కుమార్, వెంకటలక్ష్మి, అలివేలు, అరిఫుల్లా, గౌసియా, రుస్రత్‌లు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

కోట్‌పల్లి(బంట్వారం) : మండల పరిధిలోని బార్వాద్ జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం పీఆర్‌టీయూ మండల నాయకులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి విశ్వం పంతులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించాలని విధి నిర్వహణలో ఖచ్చితంగా ఉంటూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చక్రాల నర్సింహులు, జనార్ధన్‌రెడ్డి, నారాయణ, పద్మనాభరావులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ నడక పోటీల్లో సత్తయ్యకు ద్వితీయ స్థానం

అనంతగిరి : తెలంగాణ అథ్లెటిక్స్ చాంపియన్ షిఫ్ రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతిని వికారాబాద్ ఎల్ఐసీలో అకౌంటెంట్‌గా పనిచేస్తున్న సత్తయ్య సాధించారు. మంచిరియాల్ ఠాగోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న నాల్గో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ మాస్టర్స్ చాంపియన్ షిప్‌లో భాగంగా ఐదు కిలోమీటర్ల నడక పోటీలను నిర్వహించారు. ఇందులో ద్వితీయ స్థానాన్ని ఆయన సాధించారు. ఫిబ్రవరిలో ఢిల్లీలో జరిగే జాతీయ పోటీలకు ఆయన ఎంపికయ్యారు.

నిఘా నీడలో పర్యాటకం


సందర్శకుల సరదా బోటింగ్

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్) పర్యాటక కేంద్రాలపైన పోలీసు నిఘా పెరుగుతోంది. పర్యాటక స్థలాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండేందుకు వీలుగా నిఘా కెమెరాలు ఏర్పాటు చేయబోతున్నారు. సాధారణ సీసీ కెమెరాలతో పాటు 360 డిగ్రీల కెమెరాలు కూడా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో పర్యాటక ప్రాంతాలైన అనంతగిరితో పాటు కోట్‌పల్లి ప్రాజెక్టుకు ప్రతిరోజూ వందలాది మంది భక్తులు, సందర్శకులు వస్తుంటారు. అదే వారాంతాలు, సెలవు రోజుల్లోనైతే వేలాది మంది ఈ ప్రాంతాలను సందర్శిస్తుంటారు. ఇక్కడ కొలువుతీరిన శ్రీ అనంత పద్మనాభస్వామిని ప్రతి రోజూ వందలాది మంది భక్తులు దర్శించుకునేందుకు వస్తుంటారు. ఇటీవల కాలంలో అనంతగిరికి సందర్శకుల తాకిడి బాగా పెరిగింది. అనంతగిరిలో ఇప్పటికే పలుచోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇంకా కొన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అనంతగిరిలో సందర్శకులు పర్యటించే ప్రాంతాలన్నీ నిఘా పరిధిలోకి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ కెమెరాలను జిల్లా పోలీసు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయనున్నారు. ఉన్నతాధికారులు జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న చోటు నుంచే అనంతగిరి, కోట్‌పల్లి ప్రాజెక్టు వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించనున్నారు.

సీసీ కెమెరాల నిఘాలో కోట్‌పల్లి ప్రాజెక్టు

ధారూరు మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్టు వద్ద ఆహ్లాదంగా గడిపేందుకు వచ్చే సందర్శకుల భద్రత దృష్ట్యా పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు స్పష్టంగా రికార్డయ్యేలా హైడిఫినేషన్ కలిగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టారు. వారాంతాలు, సెలవు రోజుల్లో కోట్‌పల్లి ప్రాజెక్టు సందర్శకులతో కోలాహలంగా ఉంటున్న విషయం తెలిసిందే. ప్రాజెక్టు నీటిలో ఈత కొడుతూ, బోటులో విహరిస్తున్నారు. పర్యాటకుల రద్దీ పెరుగుతుండడంతో అదనంగా మరికొన్ని బోట్లు ఏర్పాటు చేసే విషయాన్ని నిర్వాహకులు పరిశీలిస్తున్నారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

» ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి



హన్మయ్య, శివరాజ్ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ, పీఆర్టీయూ నాయకులు, ఉపాధ్యాయులు

పరిగి: ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేసినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు కె. జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం పరిగి మండల పరిధిలోని చిట్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు శివరాజ్ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా హెచ్ఎం వి.వెంకట్ పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లగా పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రూ. 5లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. చెన్నకేశవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణారెడ్డి, పరిగి మండల ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌యాదవ్, పరిగి మండల అధ్యక్షకార్యదర్శులు విజయ్‌కుమార్, ఉస్మాన్‌అలీ, పీఆర్టీయూ నాయకులు పాల్గొన్నారు.

తాండూరు రూరల్‌లో..

తాండూరు రూరల్: సీపీఎస్ విధానాల నష్టాలను ప్రజా ప్రతినిధలకు, శాసన సభ్యులకు తెలిసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో అల్లాపూర్ ప్రధానోపాధ్యాయులు సీహెచ్. హన్మయ్య పదవీ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీపీఎస్‌ను పీఆర్టీయూ నిరంతరం పోరాటం చేస్తుందని, దశల వారీగా సదస్సులు నిర్వహించి అందరికీ తెలిసే విధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. తాండూరు ప్రాంతంలో ఉపాధ్యాయ వృత్తిలో హన్మయ్య 36ఏళ్లు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మమ్మ, పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి చెన్న కేశవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి కృష్ణారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు నాగప్ప, కార్యదర్శి పీఆర్టీయూ నాయకులు జైపాల్‌రెడ్డి, కిష్టప్ప, మనోహర్, మహేశ్వరం ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, ఎంఈవో వెంకటయ్యగౌడ్, పాల్గొన్నారు.

ముందుకు సాగని యాసంగి

కొడంగల్: గతంతో పోల్చితే వర్షాలు అనుకూలంగా కురవడంతో చెరువులు, బావులు, బోర్లలో నీరు వచ్చి చేరింది. అయినప్పటికీ రైతుల్లో మాత్రం ఆనందం కనిపించడం లేదు. వివిధ ప్రభుత్వ రంగ బ్యాంకులు అరకొరగా రుణాలు మంజూర్ చేయగా సహకార సంఘాలు మాత్రం ఏ ఒక్క రైతుకు రుణాలు మంజూర్ చేసిన దాఖలాలు లేవు. దీంతో వ్యవసాయ రంగం కుదేలుగా మారింది. జిల్లాలో రబీ సీజన్‌లో 34వేల హెక్టార్లలో సాగు చేయాల్సి ఉండగా కేవలం 16వేల హెక్టార్లలో వేరుశనగ, వరి తదితర పంటలను సాగు చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ తెలిపారు. ఈ సమయంలో రైతులు హుషారుగా దుక్కులు దున్నుకొని వరినాట్లను పూర్తి చేయడంతో గ్రామాలన్నీ ఆకు పచ్చని పొలాలతో కళకళాడాల్సి ఉండేది. ఆర్థిక పరిస్థితుల కారణంగా రైతులు నాట్లను వేసేందుకు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో సాగు చేసిన నారుమడులు ముదిరి పోతున్నాయి.

బ్యాంకు రుణాలు అంతంత మాత్రమే..

యాసంగి సాగులో వివిధ బ్యాంకులు అంతంత మాత్రంగానే రుణాలను మంజూర్ చేయడంతో యాసంగి సాగును అనుకున్న సమయంలో చేయలేకపోయారు. జిల్లాలోని కొన్ని సహకార సంఘాలు కూడ ఒక్క రూపాయి కూడ రైతులకు అందించకపోవడం గమనించదగ్గ విషయం.

సాగు చేసింది 16వేల హెక్టార్లలో

జిల్లాలోని ఈ యాసంగిలో 34వేల హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగును చేపట్టాల్సి ఉంది. ప్రస్తుత పరిస్థితిలో ఆలస్యంగానైనా భారీ వర్షాలు సమృద్ధిగా కురిశాయి. దీంతో కుంటలు, వ్యవసాయ బావులు, బోర్లలో నీరు పుష్కలంగా ఉన్నాయి. రైతులు ఎంతో హుషారుగా దుక్కులు దున్ని కొని వరినాటుల డిసెంబర్ 15లోపే వేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 16వేల హెక్టార్లలో మాత్రమే వరితో పాటు వేరుశనగ తదితర పంటలను సాగు చేయగా అందులో 5 శాతం మాత్రమే వరినాట్లు వేసినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. నాట్లు వేసే కాలం గడిచిపోతున్నా ప్రస్తుతం ఇప్పుడిప్పుడే వరినాట్లు ఊపందుకుంటున్నాయి. జనవరి ఆఖరి వరకు జిల్లాలో వరి నాట్లను వేయనున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు.


ముదిరిన వరినారు

బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వలేదు



యాసంగి సాగు చేసుకునేందుకు నానా అవస్థలు తప్పడం లేదు. చేతిలో పైసలు లేవు. మరో వైపు యాసంగి చేయాల్సి ఉండగా బ్యాంకులు ఖరీఫ్ రుణాలు ఇచ్చారే తప్ప రబీలో రుణాలను అందించలేదు. దీంతో చేనులో ఉన్న పత్తిని ఏరి వ్యాపారి అడిగిన ధరకే అమ్మేశాం. మరి కొంత నగదును వడ్డీకి తెచ్చుకొని ఎకరన్నర పొలం పెట్టా.

- 4కెడియల్8: నర్స్యానాయక్, కొడంగల్

అవగాహన కల్పిస్తున్నాం



యాసంగిలో వరినాట్లు వేయడంలో కాస్త ఆలస్యం జరుగుతున్న మాట వాస్తవమే. సకాలంలో బ్యాంకు రుణాలు అందక ఇబ్బందులు తప్పడం లేదు. ఆశించిన మేర వర్షాలు కురవడంతో ఈ ఏడాది రబీలో వరి పంట సాగుకు రైతులు ఆసక్తిని కనబరుస్తున్నారు. వరినాట్ల సమయానుకూలంగా వేసేందుకు రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

9: బాలాజీప్రసాద్, ఏడీఏ, కొడంగల్

ఎన్ని చట్టాలున్నా భద్రత ప్రశ్నార్థకం

- ప్రతి వివాహం నమోదైతే బాల్య వివాహాలు అరికట్టవచ్చు
- రాష్ట్రంలో జరిగే ప్రతి పెళ్లి రిజిస్టర్ కావాలి
- రాష్ట్రంలో 50 శాతం రిజర్వేషన్ ఉన్నా 80 శాతం పతులదే ఆధిపత్యం
- మూడేళ్ల నుంచి 80 ఏళ్ల వృద్ధురాళ్లపైనా అత్యాచారాలు..
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ త్రిపురాన వెంకటరత్నం


మహిళలపై జరుగుతున్న నేరాలపై లఘుచిత్రాన్ని వీక్షిస్తున్న అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు (ఇన్‌సెట్‌లో లఘుచిత్రం ప్రదర్శన)

వికారాబాద్ అర్బన్ : లింగ వివక్షత లేని సమాజం ఏర్పడాలని, ఇందుకోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ త్రిపురాన వెంకటరత్నం అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో మహిళా చట్టాలపైన రెండు అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మహిళలు చట్టాలపై తగిన అవగాహన కలిగి ఉండాలన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నేటి వరకు మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు వచ్చాయని, 2013లో నిర్భయ చట్టం వచ్చిందని, ప్రస్తుతం ముమ్మూరు తలాక్ చట్టం కూడా రూపొందించబోతున్నారని తెలిపారు. ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలకు చట్టాలపై అవగాహన లేక వారి భద్రత ప్రశ్నార్థకంగా మారిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గర్భంలో ఉన్న శిశువు నుంచి కాటికి పోయే వరకు మహిళలపై దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఆడపిల్ల అని తెలిస్తే గర్భంలోనే చంపేస్తున్నారన్నారు. అదే విధంగా మూడేళ్ల బాలిక నుంచి 80 ఏళ్ల ముదుసలి వరకు అత్యాచారాలకు గురవుతోందని చెప్పారు. బాల్య వివాహాలు ఇంకా కొనసాగుతుండడంలో పోలీసుల లోపం ఉందన్నారు. గ్రామాల్లో, కాలనీల్లో బాల్య వివాహం జరుగుతుందని సమాచారం ఇస్తే పోలీసులు కేవలం ఒక కానిస్టేబుల్‌ను పంపిస్తున్నారని, వారి మాట ఎవరూ వినడం లేదని ఆమె అన్నారు. బాల్య వివాహం అరికట్టాలంటే ఎస్ఐ, తహసీల్దార్ సంబంధిత ప్రాంతాలకు వెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో జరిగే ప్రతి వివాహం నమోదైతే బాల్య వివాహాలు అరికట్టేందుకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. 1961లో వరకట్నం నిషేధ చట్టం అమల్లోకి వచ్చిందని, తండ్రి వాటాలో కూతురుకు తన వాటా ఆస్తి వచ్చే చట్టం కూడా ఉందని, అయితే మహిళలకు తమ వాటా రాకపోవడానికి కారణం తండ్రులు కూతుళ్లకు కట్నం ఇవ్వడమేనని చెప్పారు. మహిళలకు మూడు రకాల సాధికారత అవసరమని, ఆర్థికపరమైన సాధికారత ఒకటైతే, రెండవది సామాజిక సాధికారత అని, మూడవది రాజకీయ సాధికారత అని ఆమె తెలిపారు. ఈ సాధికారతల్లో కేవలం ఆర్థిక పరమైన సాధికారిత మాత్రం మహిళలు సాధించగలిగారని, మిగతా రెండు సాధికారతలను మాత్రం సాధించలేక పోయారని అన్నారు. రాజకీయ రంగా మహిళలు ఎదగడం కోసం 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు పెట్టాలని 24 ఏళ్లుగా పోరాటం చేస్తున్నా అది సాధ్యం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ మహిళలకు ఉన్నప్పటికీ 80 శాతం పంచ్ పతులదే పెత్తనం చెలాయిస్తున్నారన్నారు.

పాలన గురించి ఎక్కువగా తెలిసేది మహిళలకేనని, మంచినీరు కావాలన్నా, కొడుకుకు జ్వరం వస్తే చూపించాలన్నా, చదవకపోతే ఆ విషయం గురువును అడగాలన్నా అంతా మహిళలే చేస్తారని, అయితే మహిళ పాలన చేస్తే తల్లి మనస్సుతో పాలన చేయగలుగుతుందనే విషయాన్ని గుర్తించలేక పోతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రజా ప్రతినిధులుగా మహిళలు ఉన్నచోట వారి భర్తలకు కుర్చీలు వేస్తున్నారని, అలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటే ఇలాంటివి ఎక్కడ జరుగవని ఆమె అన్నారు. ఎమ్మెల్యే సంజీవరావు మాట్లాడుతూ, ఆడపిల్లలను బాగా చదివించాలన్నారు. పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో పోటీ పడుతున్నారని, కొన్ని రంగాల్లో పురుషుల కంటే కూడా మహిళలు మంచి ప్రతిభ కనబరుస్తున్నారని ఆయన ప్రశంసించారు. జిల్లా ఎస్పీ అన్నపూర్ణ మాట్లాడుతూ, జిల్లాలో మహిళలు, చిన్న పిల్లలపై లైంగిక దాడులు, వేధింపులకు సంబంధించి 450 కేసులు నమోదు చేసి సంబంధిత బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. బాల్య వివాహాలను సంబంధిత రెవెన్యూ, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులు సమిష్టిగా కలిసి అరికట్టేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో భరోసా అనే కొత్త కార్యక్రమం ప్రారంభించనున్నామని, దీనికోసం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, గత జిల్లా కలెక్టర్ రూ. 35 లక్షల కేటాయించడం జరిగిందన్నారు. బాధిత మహిళలకు సంబంధించిన స్టేట్‌మెంట్లు, మెడికల్ చెకప్ వంటి పనులు ఇక్కడ చేపడతారని తెలిపారు. జిల్లాలో షీ టీం ద్వారా మహిళలకు భద్రత కల్పిస్తున్నట్లు ఆమె చెప్పారు. జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ, మహిళలకు చట్టాలపై అవగాహన లేక దాడులకు గురవుతూ మౌనంగా భరిస్తున్నారన్నారు. నేటి వరకు ఎన్నో చట్టాలు వచ్చినా అవగాహన లేక ఆ చట్టాలు నిరుపయోగమవుతున్నాయని తెలిపారు. అనంతరం మహిళలపై జరుగుతున్న నేరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్, లఘు చిత్రాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజీవరావు, ఎస్పీ అన్నపూర్ణ, జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, డీడబ్ల్యూవో జ్యోత్స్న, హైకోర్టు న్యాయవాది విజేత, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉమ్మడి జిల్లా ఆర్గనైజర్ వీరమణి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందిర పాల్గొన్నారు.

'సెన్సిటివ్' కష్టాలు

- ఎకో సెన్సిటివ్‌జోన్‌తో స్థానికులకు ఇబ్బందులు
- రియల్ ఎస్టేట్‌పై ప్రభావం
- నిర్మాణ అనుమతులకు నానా తంటాలు
- భూముల ధరలు పతనమయ్యే అవకాశం
- కేంద్ర అటవీశాఖ నోటిఫికేషన్‌పై ఆందోళన

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి)

చిల్కూరులోని జాతీయ మృగవని పార్కు చుట్టూ 5 కిలో మీటర్ల పరిధిలో ఎకో సెన్సిటీవ్ జోన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడం స్థానికుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. ఎకోజోన్ ఏర్పాటు వల్ల గ్రామాల్లో రియల్ ఎస్టేట్ తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉంది. దీనికితోడు స్థానిక ప్రజలకు కొత్త కష్టాలు తెచ్చిపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. గ్రామకంఠంలో సైతం నిర్మాణాలకు ఎకోజోన్ మాస్టర్ ప్లాన్ అనుమతులు తీసుకోవడం తప్పని సరికానుంది. ఇక పరిశ్రమలతోపాటు వాణిజ్య భవనాల నిర్మాణంపై ఆంక్షలు కొనసాగుతాయి. ఈ కారణంగా జోన్ పరిధిలోకి వచ్చే 15 గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఎకో సెన్సిటీవ్ జోన్ ఏర్పాటు కోసం ఇప్పటికే గుట్టుచప్పుడు కాకుండా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేయడం కలకలం రేకెత్తిస్తోంది. 111 జీవో ఎత్తివేయాలని ఆందోళన చేస్తున్న స్థానికులు ఇటీవల ఈ కేసు నిమిత్తం ఢిల్లీ వెళ్లగా ఈ విషయం బయటకు వచ్చింది. 111 జీవో వల్ల జరిగిన నష్టమేమోకానీ మీకు కొత్త కష్టాలు వచ్చినట్లు ఉన్నాయంటూ ఓ న్యాయవాది స్థానికులకు సమాచారం ఇచ్చారు. మీ ప్రాంతంలో ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు ఇప్పటికే డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇచ్చారు... కొన్ని కారణాల వల్ల దేశవ్యాప్తంగా ఇలా గతంలో ఇచ్చిన గెజిట్‌లను పక్కన పెట్టారు. ఇపుడు దీనికి తుది నోటిఫికేషన్ ఇచ్చేందుకు అంతా సిద్ధం చేశారు... దీన్ని ఆపుకునే యత్నం చేయండి అని సలహా ఇచ్చారు. దీంతో ఈ గెజిట్ కాపీ ఇలా బయటకు వచ్చింది. ఇదిలా ఉంటే ఇప్పటికే హైదరాబాద్ పక్కన ఉన్న హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ పరివాహక ప్రాంతాల్లోని 84 గ్రామాల్లో 111 జీవో అమల్లో ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని సవరించాలంటూ ఇటీవల చెన్నైలోని గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. దీన్ని విచారించిన ట్రిబ్యునల్ ప్రభుత్వాన్ని నివేదిక కోరింది. ప్రభుత్వం కూడా నివేదిక అందించింది. ఇంకా దీనిపై కోర్టు నిర్ణయం వెలువడాల్సి ఉంది. అయితే తాజాగా తీసుకున్న నిర్ణయంతో మరికొన్ని గ్రామాలపై ఆంక్షలు అమల్లోకి వస్తాయి. ఎకో సెన్సిటీవ్ జోన్‌లో 15 గ్రామాలు ఉండగా ఇందులో 6 గ్రామాల్లో ఇప్పటికే 111 జీవో పరిధిలో ఉన్నాయి. మరో 9 గ్రామాలు 111 పరిధి బయట ఉండడంతో ఈ ప్రాంతాలన్నీ ఇపుడు అభివృద్ధిబాటలో ఉన్నాయి. రాజేంద్రనగర్ మండలం నార్సింగ్, మంచిరేవుల, కోకాపేట, పీరంచెరువు, హిమాయత్‌సాగర్, హైదర్‌షాకోట, నెక్నాపూర్, బైరాముల్‌గూడ, గంధంగూడ గ్రామాల్లో ఇపుడు శరవేగంగా అభివృద్ధి సాధిస్తున్నాయి. ఇక్కడ రియల్ ఎస్టేట్ మూడుపూవులు, ఆరు కాయలన్నట్లుగా ఉంది. ఎకరా విలువ ఈ ప్రాంతాల్లో పది కోట్లకు పైగానే ఉంది. కోకాపేటలో 12 ఏళ్ల కిందటే ఎకరా రూ. 14 కోట్లకుపైనే అమ్ముడైన విషయం తెలిసిందే. భూముల విలువ అధికంగా ఉన్న ఈ ప్రాంతాల్లో ఇపుడు ఎకోజోన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించడంతో భూధరలు పతనమయ్యే అవకాశం ఉంది. గ్రామ కంఠంలో స్థానికులు ఇళ్ల నిర్మాణాలకు కూడా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. జోన్ పరిధిలో వాయు, శబ్ధ, కాలుష్యకారక పరిశ్రమలపై నిషేధం. కొత్తగా వాణిజ్య సముదాయాల నిర్మాణాలకు అనుమతులు ఉండవు. మైనింగ్, క్వారీలు, క్రషర్స్, కొత్త పరిశ్రమలు ఏర్పాటుతోపాటు ఉన్నవాటిని విస్తరించడం నిషేధం. వాణిజ్య హోటళ్లు, రిసార్ట్‌లు జోన్‌లో నిషేధం. అయితే ఈకో టూరిజంలో భాగంగా తయారుచేసిన పరిమితమైన డిజైన్‌లో హోటల్ ఏర్పాటు చేసుకునే వారికి నిబంధనల మేరకు అనుమతి ఇస్తారు. వాణిజ్య అవసరాల కోసం భూగర్భజలాల వాడకం కూడా నిషేధం, నిబంధనల మేరకే కమర్షియల్ సైన్‌బోర్డులు, హోర్డింగ్‌లు ఏర్పాటుకు అనుమతి ఇస్తారు. 900 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న జాతీయ మృగవని పార్కు సంరక్షణ పేరుతో వేల ఎకరాల్లో భూములపై ఆంక్షలు పెట్టడం సరికాదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ చూపి కేంద్రంతో మాట్లాడి దీన్ని ఉపసంహరించుకునే విధంగా చూడాలని కోరుతున్నారు.

అభివృద్ధి పథంలో రాష్ట్రం

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు : సీఎం కేసీఆర్ సాహసోపేత నిర్ణయాల వల్ల రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అన్నివర్గాలకు మేలుచేయాలనే లక్ష్యంతో టీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని చెప్పారు.మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి, నాగిళ్ల, వెల్దండ మండలం రాచూరు గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు నారాయణరెడ్డి సమక్షంలో గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రజా విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ , బీజేపీ, టీడీపీలు ఉనికి కోసం ప్రభుత్వంపై విష ప్రచారానికి ఒడిగట్టాయని నారాయణరెడ్డి మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జెల్ల రమేశ్‌గౌడ్, పుట్ట రాంరెడ్డి, రాజశేఖర్, బృంగి ఆనంద్‌కుమార్, జెల్ల లక్ష్మయ్య, పవన్‌కుమార్‌రెడ్డి, బొమ్ము నాగయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, హన్మనాయక్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రాస్తారోకో

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు బెయిల్ రాకుండా అడ్డుపడుతున్నందుకు నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. వెంటనే అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు పెంటనోళ్ల రవికుమార్, జిల్లా నాయకుడు ఎర్రోళ్ల జగన్, జనిగె శ్రీశైలం, ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు పబ్బె అనిల్‌కుమార్, నాయకులు శివశేఖర్, జనార్ధర్, రమేష్, కల్యాణ్, చిర్ర చెన్నయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు. **- కొత్తూరు**



కొత్తూరులో రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పరిశ్రమల ఏర్పాటుకు భూముల పరిశీలన

ఆదిభట్ల : ఇబ్రహీంపట్నం మండల కప్పాపాడు, ఎలిమినేడు గ్రామాలలో పరిశ్రమల ఏర్పాటుకు పట్టాభూములను ఆర్డీవో మధుకర్‌రెడ్డి, టీఎస్ఐఐసీ జనరల్ మేనేజర్ పద్మజ, భూసేకరణ విభాగం ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ స్వర్ణలత గురువారం భూములను పరిశీలించారు. కప్పాడులోని సర్వే నెంబర్ 166, 167, 170, 187లలో 200 ఎకరాల వరకు పట్టాభూములున్నాయి, పట్టాభూములలో రైతుల ఆంగీకారంతో పరిశ్రమలు ఏర్పాటుకు భూములు తీసుకోనున్నారు. ఎలిమినేడులో 258 ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయి. టీఎస్ఐఐసీ ఈ భూములలో పరిశ్రమల స్థాపనకు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. భూసేకరణకు సంబంధించి టీఎస్ఐఐసీ రెవెన్యూ అధికారులు రెండేళ్ల క్రితం గ్రామసభలు ఏర్పాటు చేసి పరిశ్రమల ఏర్పాటుకు ప్రజల నుంచి ఆమోదం తీసుకున్నారు. ఎలిమినేడు, కప్పాడు గ్రామాలలో 500 ఎకరాల భూములుసేకరించి బారీ పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో బాగంగా జిల్లా అధికారులు ఆయా గ్రామాలలో పర్యటించారు. వీరి వెంట టీఎస్ఐఐసీ డిప్యూటీ ఇన్స్‌పెక్టర్ మజీద్‌లున్నారు.

అందని మందుల కిట్లు

- ఇబ్బందులు పడుతున్న చిన్నారులు, గర్భిణులు
- రెండు సంవత్సరాలైనా పంపిణీ కాని కిట్లు
- స్పందించని అధికారులు, నిర్వాహకులు

శిశు సంరక్షణలో భాగంగా ప్రారంభమైన అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరవుతున్న చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అత్యవసర సమయంలో చికిత్సలు నిర్వహించేందుకు అవసరమయ్యే మందుల కిట్లు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. రెండు సంవత్సరాల క్రితం పంపిణీ జరిగినా తిరిగి సరఫరా ఆగిపోవడంతో అత్యవసర సమయంలో చిన్నారులు, బాలింతలు, గర్భిణులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతోపాటు పౌష్టికాహారం సరఫరాలో జాప్యం చోటుచేసుకోవడంతో అవస్థలు తప్పడం లేదు. వ్యాధుల సీజన్‌లో చిన్నారులకు వాంతులు, విరేచనాలతో ఆసుపత్రులకు చేరుతున్న సంఘటనలు వెలుగుచూశాయి.

కొడంగల్ : అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న చిన్నారులు, తల్లులకు అత్యవసర సమయాల్లో ఔషధాలను అందించేందుకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం మందుల కిట్‌లను సరఫరా చేస్తుంది. 6 సంవత్సరాల్లోపు చిన్నారులు ఎక్కువ సమ యం అంగన్‌వాడీ కేంద్రాల్లోనే గడిపే పరిస్థితుల నేపథ్యంలో వారికి కాలానుగుణంగా వచ్చే అనారోగ్య సమస్యలను సత్వరమే నివారించేందుకు అవసరపడే మందులను ఐసీడీఎస్ అందిస్తుంది.అంగన్‌వాడీ కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉండటంతో బాలింతలు, గర్భిణులు, చిన్నారులే కాకుండా పరిసర ప్రాంతాల మహిళలు మందుల కోసం కేంద్రాలను ఆశ్రయిస్తుంటారు. పిల్లలకు టీకాలు ఇచ్చే సమయంలో జ్వరం బారినపడే అవకాశాలు ఉండటంతో ఉపశమనం పొందేందుకు వీలుగా పారాసిట్రమాల్ ట్యాబెట్లు, సిరప్‌లను కేంద్రాల్లో అందు బాటులో ఉండాలనేది ఐసీడీఎస్ ఉద్దేశం. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి అంగన్‌వాడీ కేంద్రాల్లో కనిపించడంలేదు. కొన్ని కేంద్రాల్లో ఖాళీ ప్రథమ చికిత్స బాక్సులు దర్శనం ఇస్తుంటే మరికొన్ని కేంద్రాల్లో కాలం చెల్లిన మందులు పేరుకొపోయాయి. రెండేళ్ల క్రితం సరఫరా చేసిన మందుల కాలం ముగిసి ఆరు నెలలు గడుస్తున్నా ప్రతి సంవత్సరం అందించాల్సిన మందుల కిట్లు మాత్రం అంగన్‌వాడీ కేంద్రాలకు చేరకపోవడం గమన్హారం.

సమగ్ర సూచనలతోనే కిట్ల పంపిణీ..

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఏ ఏ అవసరాలుంటాయి ? ఎలాంటి వ్యాధులు సీజనల్‌గా వ్యాపిస్తాయి? వాటికి ఏ రకమైన మందులను వినియోగించాలనే సమగ్ర సమాచారంతో సూచనలు, సలహాలతో కూడిన పత్రాలను మందులను సరఫరా చేస్తున్నారు. ఓ రకంగా ఈ కేంద్రాలు చిన్నపాటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగానే వినియోగిస్తున్నారనడంలో సందేహంలేదు. చిన్నారులు ఆడుకునే సమయంలో గాయపడినా, ఏదైనా ప్రమాదానికి గురైనా అత్యవసర ప్రాథమిక వైద్యాన్ని అందించే సామాగ్రి కరువే. అధికారులు ఆ విషయాన్ని విస్మరించి రెండు సంవత్సరాలు గడుస్తుండటం శోచనీయం.



అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరాచేసే కిట్లు

కేంద్రాల్లో ప్రమాదకరంగా..

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం మందుల కొరత ఏర్పడింది. మరికొన్ని కేంద్రాల్లో అసలు మందులే లేకుండా ఖాళీ బాక్సులు దర్శనమిస్తున్నాయి. చాలా కేంద్రాల్లో కాలం చెల్లిన మందులు మిగిలిపోయాయి. కొన్ని కేంద్రాల్లో సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం పేరుతో సరఫరా చేసే ఈ మందులను వినియోగించే విధానాలకు సంబంధించిన సూచన పత్రాలు సైతం లేవు. ఈ పరిస్థితుల్లో కాలం చెల్లిన మందులు కేంద్రాల్లో పేరుకుపోయాయి. మందులు నిల్వ ఉండటం వల్ల స్థానిక ప్రజానీకంపై ప్రభావం చూపేదే.

మందులివ్వడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చోటుచేసుకున్నా ప్రాణాల మీదకు వచ్చే అవకాశం లేకపోలేదు. ప్రాథమిక చికిత్స పెట్టెలో భద్రపర్చిన మందుల పంపిణీ లో ఎలాంటి పొరపాటు జరిగినా పిల్లల పరిస్థితి అగమ్యగోచరంగా మారే అవకాశాలున్నాయి. చిన్నారులు ఆడుకునే కేంద్రంలో ఇలాంటివి ఉండటం చాలా ప్రమాదకరం.



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు

ఏఏ మందులు అందుబాటులో ఉండాలి..

పెద్దవారికి జ్వరం వస్తే పారాసిట్రమాల్ 500 ఎంజీ, పిల్లలకు అదే సిరప్ 60 ఎంఎల్ నులి పురుగులను నియంత్రించేందుకు అల్బెండజోల్ మాత్రలు. ఆకస్మాత్తుగా కళ్లు తిరిగినా, ఏదైనా సామాగ్రి గీసుకున్నా గాయాలైనప్పుడు నియోమైసిన్ ఆయింట్‌మెంట్ 100 గ్రాములు, అబ్జార్బెంట్ కాటన్ 100 గ్రాములు. కళ్లు ఎర్రబడి, చెవిపోటు వచ్చిన సమయంలో వినియోగించుకునేందుకు సిప్రోఫ్లాక్సాసిన్ చుక్కల మందు, గజ్జి, చర్మ వ్యాధుల సమస్యలకు బెంజయల్ బంజోయేట్ 450 ఎంఎల్, గాయాలైన సమయంలో వినియోగించేందుకు పోవిడిన్ అయోడిన్ 450 ఎంఎల్, కాలిన గాయాలకు సిల్వర్ సల్ఫాడైజీన్ ఆయింట్‌మెంట్ 100 జీఎం, దగ్గు, జలుబు సమస్యలకు క్లోర్ ఫినరమిల్ మాలియాట్ దగ్గు మందు 60 ఎంఎల్, నీళ్ల విరేచనాలకు సంబంధించి ఫ్యురజోలడిన్ సిరప్ 60 ఎంఎల్, కళ్ల కలకలకు క్లోరాంఫెనికాల్ ఐఅప్లికాప్స్ ఒక శాతం.

జిల్లాలో ఐసీడీఎస్ 5 ప్రాజెక్టుల పరిధిలో 969 కేంద్రాలు, 138 మినీ కేంద్రాలు, మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు 1,107, 6 సంవత్సరాల్లోపు చిన్నారులు 62,113, గర్భిణులు 5,601, చిన్నారులు 19,081, బాలింతలు 5,305.

మందులు అందాల్సి ఉంది..



మందుల కిట్లు అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేయాల్సి ఉంది. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతాం. గతంలో నేరుగా ఐసీడీఎస్ ప్రాజెక్టుకు సరఫరా చేస్తే కేంద్రాలకు పంపించేందుకు చర్యలు తీసుకుంటాం. ఇందుకు సంబంధించిన కార్యాచరణ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. చిన్నారులు, బాలింతలకు, గర్భిణులకు అవసరపడే మందులను అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తాం.

జయరాంనాయక్, సీడీపీవో, కొడంగల్

సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

పెద్దేముల్: మండలంలోని తట్టెపల్లి గ్రామానికి చెందిన ఎస్.సవిత భర్త మహదేవ్ అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. అతడి కోసం ఆస్పత్రిలో పెట్టిన ఖర్చుల నిమిత్తం మంత్రి మహేందర్‌రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ 60వేలు మంజూరు చేయించి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, యువజన అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మణ్ పాల్గొన్నారు.



కొన'సాగుతున్న' రోడ్డు విస్తరణ పనులు

» తాండూరు-వికారాబాద్ రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యం
» కంకరలో జారిపడుతున్న వాహనాలు

పెద్దేముల్: తాండూరు-హైదరాబాద్ రోడ్డు పనుల్లో జాప్యం కారణంగా జనం ఇబ్బందులు పడుతున్నారు. తాండూరు నుంచి వికారాబాద్ వరకు చేపట్టిన విస్తరణ పనుల్లో ఆలస్యం కనిపిస్తోంది. రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాండూరు నుంచి వికారాబాద్ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు పెద్దేముల్ మండలం కందనెల్లి, మంబాపూర్, దుగ్గాపూర్, మన్‌సాన్‌పల్లి గ్రామాల మీదుగా జరుగుతున్నాయి. రోడ్డు విస్తరణ పనుల కోసం కాంట్రాక్టర్లు రోడ్డు పక్క ఇరువైపుల తవ్వకాలు చేపట్టి అందులో కంకర వేసి వదిలేశారు. రోడ్డుపై నుంచి వెళ్తున్న వాహనాలకు ఎదురుగా వాహనం వస్తే రోడ్డు దిగక తప్పని పరిస్థితులు ఉన్నాయి. రోడ్డు విస్తరణ పనుల్లో రోడ్డుపక్కల తవ్వి కంకరవేయడం వల్ల రోడ్డుదిగిన వాహనాలు కంకరలో జారిపోతున్నాయి. ద్విచక్రవాహనదారులు కంకరపై నుంచి వెళ్తూ కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఆటోలు లోడుతో వెళ్తున్న సమయంలో రోడ్డు దిగి కంకరలోకి వస్తే అవి ముందుకు కదలలేక పోతున్నాయి. ఇలా తాండూరు-హైదరాబాద్ రోడ్డు విస్తరణ పనులతో జనం అవస్థలు పడుతున్నారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు సరైన విధంగా పనులు చేపట్టకపోవడంతోనే ఇబ్బందులు ఎదురవుతున్నాయని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంకర వేసిన కాంట్రాక్టర్లు కంకర కదలకుండా దానిపై దస్సు వేసి నీళ్ళు పోసుంటే అది గట్టిగా మారి వాహనాలు జారకుండా ఉంటాయని పలువురు సూచిస్తున్నారు. ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేస్తున్నా సంబంధిత అధికారులు కూడా వారిపై ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని జనం వాపోతున్నారు. ఉన్నతాధికారులు ఈ విషయాలపై దృష్టిపెట్టి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు.



కంకరలోకి దిగి ముందుకు కదలలేకపోతున్న ఆటో

12 ఎకరాలలో లారీ పార్కింగ్

» రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు: తాండూరులో 12 ఎకరాల స్థలం కేటాయించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా లారీ పార్కింగ్‌ను ఏర్పాటు చేస్తామని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరులో లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో రవాణా వ్యవస్థ పటిష్ఠ పరిచేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, కాలుష్య నివారణ కోసం రూ.110 కోట్లతో బైపాస్ రోడ్డును ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు ఎకరాకు రూ.18లక్షల చొప్పున పరిహారం ఇచ్చామన్నారు. పోలీసు స్టేషన్ నుంచి విలియంమూన్ చౌరస్తా వరకు రూ.7కోట్ల 50లక్షలతో సీసీ రోడ్డు, డివైడర్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రమాద రహిత తెలంగాణ సాధనకు డ్రైవర్లు, ప్రైవేటు వాహనాల యజమానులు కృషి చేయాలని కోరారు. హైవేలతోపాటు ప్రతి జిల్లాలో డ్రైవర్లకు రెస్ట్ రూంలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో 5ఎకరాల స్థలం సేకరించి డ్రైవర్లకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్ మాట్లాడుతూ తాండూరు పట్టణంలో ఫుట్‌పాత్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. లారీ పార్కింగ్ కోసం మంత్రిని పదెకరాల స్థలం కోరితే 12 ఎకరాలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్, రాష్ట్ర వైద్య, విద్య మౌలిక వసతుల చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి, నాగేందర్‌గౌడ్, లారీ ఓనర్స్ వెల్ఫేర్ అధ్యక్షులు కరీం, కార్యదర్శి సుమిత్‌గౌడ్‌తోపాటు అసోసియేషన్ ప్రతినిధులు అబ్దుల్ రవూఫ్, అప్పు, గోపాలకృష్ణ, జిల్లా ఆర్టీఏ సభ్యులు జావెద్ తదితరులు పాల్గొన్నారు.

'మందకృష్ణ మాదిగను విడుదల చేయాలి'

తాండూరు రూరల్: మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు గురువారం తహసీల్దార్ రాములుకు వినతిపత్రం అందజేశారు. 24ఏళ్లుగా ఉద్యమాలు చేస్తున్న మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ బిల్లు కోసం డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళతామని చెప్పి ఎమ్మార్పీఎస్ అధ్యక్షున్ని అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంద్‌కుమార్, ప్రతినిధులు నర్సింహులు ఉన్నారు.

బీజేపీ సంస్థాగత కమిటీలు

తాండూరు: నియోజకవర్గ పరిధిలోని తాండూరు, బషీరాబాద్, పెద్దేముల్, యాలాల మండలాల నూతన కమిటీల ఏర్పాట్లను పూర్తి చేసినట్లు బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పూజారి పాండు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీని గ్రామస్థాయిలో విస్తరించి బూత్ మీటింగులు వేస్తూ సంస్థాగతంగా బలియ శక్తిగా తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు. ఈనెల 7న పెద్దేముల్ మండల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశానికి జిల్లా అధ్యక్షులు ప్రహ్లాదరావు, ప్రధాన కార్యదర్శి యు.రమేష్ హాజరవుతారని అన్నారు.

యువజనోత్సవాలు

తాండూరు: ఈనెల 6, 7వ తేదీల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో యువజనోత్సవాల్లో భాగంగా రన్నింగ్, త్రోస్, జంప్స్ వంటి పోటీలు నిర్వహిస్తున్నామని ఏబీవీపీ నగర కార్యదర్శి సందీశ్వర్ తెలిపారు. తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నియోజకవర్గ యువతీ, యువకులకు అథ్లెటిక్స్, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 5వ తేదీలోగా కళాశాల మైదానంలో ఆధార్ కార్డులతో వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. 6న ఉదయం 9 గంటలకు లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా నుంచి తాండూరు వరకు 5కేరన్ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాండూరు రూరల్: స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం కృషి చేయాలని వివేక్ సేవా సమితి అధ్యక్షుడు మురళికృష్ణ అన్నారు. గురువారం తాండూరు మండలం వీరశెట్టిపల్లి గ్రామంలో వివేక్ సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యు.రమేశ్, వీరభద్రప్ప, నాగప్ప, సాయిరెడ్డి, నర్సింహ, నరేష్, శ్రీనివాస్, వెంకటప్ప, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత ప్లాస్టిక్ బ్యాగులు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ కవర్లు

తాండూరు: తాండూరులో నిషేధిత ప్లాస్టిక్ బ్యాగులను ద్విచక్రవాహనంపై తీసుకెళ్తూ బళ్లకు, చిరు వ్యాపారులకు, కూరగాయలు, పండ్ల విక్రయదారులకు విక్రయించేందుకు తరలిస్తున్న విషయం తెలుసుకున్న మున్సిపల్ ప్లాస్టిక్ నిషేధ ప్రత్యేక బృందం గురువారం పట్టుకుంది. ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకోవడంతోపాటు ప్లాస్టిక్ బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. వారికి జరిమానాలు విధిస్తామని శానిటరీ ఇన్‌స్పెక్టర్ విక్రంసింహారెడ్డి తెలిపారు.

ఇసుక తరలించవద్దని వినతి

తాండూరు రూరల్: మండల పరిధిలోని వీరశెట్టిపల్లి, గోనూరు గ్రామాల పరివాక ప్రాంతంలోని కాగ్నా నది గుండా ఇసుక తరలించవద్దని గ్రామానికి చెందిన కొంతమంది రైతులు తహసీల్దార్ రాములుకు వినతిపత్రం అందజేశారు. గురువారం తాండూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద వీరశెట్టిపల్లి గ్రామానికి చెందిన బీడే నాగప్ప, ఎర్ర శ్రీనివాస్, చీమల చిన్న నర్సింహులు, వరంగల్ నర్సింహులు, బొప్పి శ్రీనివాస్, బోయిని నాగప్ప తదితరులు కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. కాగ్నా నదుల గుండా ఇసుక తరలించవద్దని, గతంలో హై కోర్టు ఆదేశాలిచ్చిందని, నది పరిధిలో ఇసుకను ఇతర ప్రాంతాలకు చెందిన వారికి ఇవ్వ కూడదని పేర్కొన్నారు. అధికారులు ఇసుక ఇవ్వకుండా చూడాలని కోరారు.

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

తాండూరు: ప్రభుత్వం ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను కొనసాగిస్తుందని మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో అల్లాపూర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన హన్మయ్యను ఆయన సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాలను పెంపొందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కె.లక్ష్మమ్మ, జడ్పీటీసీ రవీందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ సిద్రాల శ్రీనివాస్, నాయకులు అనంతయ్యముదిరాజ్, పీఆర్టీయూ నాయకులు నర్సిరెడ్డి, నాగప్ప తదితరులున్నారు.



సన్మానిస్తున్న మంత్రి, ప్రజాప్రతినిధులు

డిజిటల్ లావాదేవీలపై రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న శిరీష

బషీరాబాద్: నావంద్గి వ్యవసాయ సహకార సంఘంలో డిజిటల్ లావాదేవీలపై నాబార్డ్ ఆధ్వర్యంలో డీసీసీబీ బ్యాంక్ అధికారిని శిరీష గురువారం రైతులకు నగదురహిత లావాదేవీలపై అవగాహన కల్పించారు. వ్యవసాయ సహకార సంఘాల్లో రైతులకు రూపే కార్డులు అందజేసినందున వాటిని ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. నావంద్గి సహకార సంఘంలో 4,770 మంది సభ్యులు ఉండగా 1260 మందికి రూపే కార్డులు ఇచ్చినట్లు ఆసంఘం సీఈవో వెంకటయ్య తెలిపారు.

శబరిమల వెళ్దామిలా..

» జాగ్రత్తలతో సురక్షిత ప్రయాణం » జనవరి 26 వరకు అయ్యప్ప దర్శనం

» మకరజ్యోతికి భారీగా తరలనున్న స్వాములు



కొడంగల్: హరిహర సుతుడు అయ్యప్పస్వామి మాలధారణ అంటేనే ఒక పవిత్రమైన దీక్ష. మాల స్వీకరించిన స్వాములు ప్రతి సంవత్సరం కేరళ రాష్ట్రంలోని శబరిమలలో కొలువైన స్వామి సన్నిధానానికి వెళ్లి ఇరుముడి సమర్పించి, మొక్కులు తీర్చుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీక్షలో పాటించాల్సిన కఠిన నియమాలు, యాత్రా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గురు స్వాములు ఇస్తున్న సలహాలు, సూచనలు.

మాలధారణ నుంచే..

అయ్యప్ప మాలధారణ వేసుకున్న నాటి నుంచే 41 రోజుల పాటు కచ్చితమైన నియమ నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. దీక్ష పూర్తయిన వెంటనే ఇరుముడులతో శబరిమలకు చేరుకోవాలి. బంగారు మెట్లపై నుంచి ఆలయ ప్రవేశం చేసి అయ్యప్పస్వామికి ఇరుముడిని సమర్పించి స్వామిని దర్శించు కోవాలి.

ఇరుముడి పవిత్రతను కాపాడాలి

మాలధారణ ఎక్కడైతే ధరించారో అక్కడి నుంచే శబరిమలకు ఇరుముడులతో బయలుదేరుతుంటారు. తలపై ఎత్తుకున్న ఇరుముడి పవిత్రతను స్వామి సన్నిధికి చేర్చేవరకు కాపాడుకోవాల్సి ఉంటుంది. ఎక్కడపడితే అక్కడ ఇరుముడిని కింద పెట్టకుండా జాగ్రత్త తీసుకోవాలి. ఇరుముడికి నిత్యం ధూపదీప నైవేద్యాలతో పూజలు చేయాల్సి ఉంటుంది.

గురుస్వామి అండ తప్పనిసరి

భక్తులు తమకు దిశానిర్దేశం చేస్తూ అండగా ఉండటానికి గురుస్వామి తప్పనిసరిగా వెంట ఉండేలా చూసుకోవాలి. ప్రయాణ సమయంలో ఉదయం, సాయంత్రం వేళల్లో అయ్యప్పకు ప్రత్యేక పూజలు చేయడం, శరణుగోష వంటివి గురుస్వామి ఉంటేనే సులువుగా ఉంటుంది. శబరిమల ప్రాశస్త్యం, పవిత్రత గురించి గురుస్వాములకు పూర్తిగా అవగాహన ఉంటుంది.

సురక్షిత ప్రయాణం ఎంచుకోవాలి

కేరళలో కొలువైన అయ్యప్పస్వామి సన్నిధిని చేరుకోవడానికి సురక్షిత ప్రయాణ మార్గాలను ఎంచుకోవాలి. జిల్లా నుంచి దాదాపు 1200 కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. అయితే ప్రతి సంవత్సరం అయ్యప్ప స్వాములు అత్యధికంగా రోడ్డు మార్గం ద్వారా శబరిమలకు వెళ్తుంటారు. మరి కొందరు రైల్వే మార్గంలో, ఇంకొందరు విమాన మార్గంలో సన్నిధానానికి చేరుకుంటారు. ఈ మూడింటింలో ఏ మార్గాన్ని ఎంచుకున్నా జాగ్రత్తలు తప్పనిసరి.

జనవరి 26 వరకు దర్శనం

అయ్యప్పల శబరియాత్ర ఇప్పటికే ప్రారంభమైంది. ముందుగా అంటే కార్తీక మాసం ప్రారంభంలో మాలధరించిన స్వాములు ఇరుముడులతో బయలుదేరుతున్నారు. ఈ నెల 26న మండల పూజ అనంతరం శబరిమలలోని ఆలయాన్ని మూసి, మళ్లీ 30న తెరుస్తారు. ఈ సమయాలను దృష్టిలో ఉంచుకొని స్వాములు శబరిమలకు వెళ్తుంటారు. యాత్రలు జనవరి 26 వరకు కొనసాగుతుంటాయి. ప్రధానంగా జనవరి 15న మకరజ్యోతి దర్శనానికి లక్షల సంఖ్యలో భక్తులు శబరిమలకు చేరుకుంటారు. అప్పటి వరకు కేరళలోని అయ్యప్ప ఆలయం తెరిచే ఉంటుంది. అయితే ప్రస్తుతం యాత్రలు ప్రారంభం కావడంతో శబరిమలకు భక్తుల తాకిడి భారీగా పెరిగే అవకాశం ఉంది. పెద్దపాదం జనవరి నుంచి ప్రారంభమైంది. పెద్దపాదం చేసే స్వాములు ఎరిమేలి చేరుకుంటే సౌకర్యవంతంగా ఉంటుందని కొందరు సీనియర్ గురుస్వాములు సూచిస్తున్నారు.

రాయితీలు ప్రకటించిన ఆర్టీసీ

కండిషన్‌లో ఉన్న వాహనాలను ఎంపిక చేసుకోవాలి. సుశిక్షితులైన డ్రైవర్‌ను వెంట పెట్టుకోవాలి. మితిమీరిన వేగంతో వెళ్లడం, అర్ధరాత్రి అనంతరం ప్రయాణాలు చేయరాదు. మార్గమధ్యంలో ఏవైనా ఆలయాలు ఉంటే అక్కడ విశ్రాంతి తీసుకొని, మళ్లీ ప్రయాణాన్ని కొనసాగించాలి. ఈ ఏడాది కూడ ఆర్టీసీ శబరిమల యాత్రకు వెళ్లే అయ్యప్పస్వాముల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తూ రాయితీలను ప్రకటించింది. సూపర్ లగ్జరీ బస్సు అయితే కిలో మీటర్‌కు రూ.42, డీలక్స్‌కు రూ.41, ఎక్స్‌ప్రెస్‌కు రూ.45 చొప్పున నిర్ణయించారు. ప్రతి బస్సులో ఒక్క గురుస్వామి, ఇద్దరు మణికంఠలు, ఇద్దరు వంట వారు, ఒక లగేజ్ బాయ్‌కి ఉచితంగా అనుమతిని కల్పించారు. రోజూ బస్సు 420 కిలో మీటర్లు ప్రయాణించేలా పరిమితిని విధించారు.
సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులను ఎంచుకోవడం ఎంతో శ్రేయస్కరంగా భావించవచ్చు.

మూడు మార్గాల్లో రైలు ప్రయాణం

రోజూ ఉదయం మహబూబ్‌నగర్ మీదుగా 6:15 నిమిషాలకు ముంబాయి-కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్ రైలు మంత్రాలయం, రాయిచూర్‌ల మీదుగా వెళ్తుంది. దీంతో పాటు హైదరాబాద్ నుంచి వివిధ స్టేషన్‌ల మీదుగా రైలు సౌకర్యాన్ని కల్పించారు. అయితే ముందుగా ఆన్‌లైన్‌లో టికెట్లను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ రైలులో ప్రయాణించే వారు మూడు రూట్ల ద్వారా అయ్యప్ప సన్నిధానానికి చేరుకోవచ్చు. ఒకటి కేరళలోని ఎర్నకులం స్టేషన్‌లో దిగితే అక్కడి నుంచి ట్రావెల్స్ వాహనాల్లో 180 కిలో మీటర్లు ప్రయాణం చేసి ఆలయానికి చేరుకోవచ్చు. ఒక వేళ కొట్టాయం స్టేషన్‌లో దిగితే 140 కిలో మీటర్లు ప్రయాణిస్తే చేరుకోవచ్చు. ఇదే చెంగనూర్ స్టేషన్‌లో దిగితే 95 కిలో మీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. రైలు టికెట్లు చాలా ముందుగా రిజర్వు అవుతుంటాయి. జనవరి 17 వరకు దాదాపు అన్ని రైళ్లలో టికెట్లన్నీ ముందుగానే బుక్కయినట్లు తెలుస్తుంది. కాగా దక్షిణ మధ్య రైల్వే వారు హైదరాబాద్‌లోని సికింద్రాబాద్, నాంపల్లి నుంచి మహబూబ్‌నగర్, గద్వాల్ మీదుగా కొన్ని ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేస్తారు. వీటి గురించి ఆన్‌లైన్‌లో వివరాలు తెలుసుకోవచ్చు.



ఆన్‌లైన్‌లో విమాన టికెట్లు

ఏరోజుకారోజు ఉన్న డిమాండ్‌ను బట్టి చార్జీలను చెల్లించి, ఆన్‌లైన్ ద్వారా విమానం టికెట్లను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. శంషాబాద్ నుంచి ఉదయం 11 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు అందుబాటులో ఉంటుంది. కొచ్చిన్ విమానాశ్రయంలో దిగితే అక్కడి నుంచి ట్రావెల్ వాహనాల ద్వారా 250 కిలో మీటర్లు ప్రయాణించి స్వామి సన్నిధానానికి చేరుకోవచ్చు. త్రివేంద్రం విమానాశ్రయంలో దిగితే 180 కిలో మీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది.

కండల వీరులు

ఆరోగ్యంపై పెరిగిన శ్రద్ధ.. శరీర ధృడత్వంపై ఆసక్తి

జిమ్‌లవైపు పరుగులు పెడుతున్న యువత

యాచారం : యువత తమ శరీరంలో కొవ్వు కరిగించడం కోసం నిత్యం క్రమం తప్పకుండా జిమ్‌కు వెళ్లి వ్యాయామం చేస్తున్నారు. కొందరు కసరత్తులు చేస్తూ కుస్తీ పడుతున్నారు. చెమటోడుస్తూ కొవ్వు కరిగించి, కండలు పెంచుతున్నారు. నేడు చలిలో కూడా ఆయా గ్రామాల లో యువకులు, విద్యార్థులు ఉదయం వేళ తమ గ్రా మం నుంచి సుమారు మూడు, నాలుగు కిలోమీటర్ల దూరం దాక నడక సాగిస్తూ తమ శరీరం బలంగా తయారు చేసుకోవడం కోసం కృషి చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జిమ్‌లు యాచారం, ఇబ్రహీంప ట్నం, హయత్‌నగర్, తుక్కుగూడ, తుర్కయాంజాల్ లలో మాత్ర మే ఉన్నాయి. మారుమూల గ్రామాల యువకులు, విద్యార్థులు వయస్సుతో సంబందం లేకుండ క్రమం తప్పకుండ కసరత్తులు చేస్తు న్నారు. నడక, జాగింగ్, జిమ్‌లో రకరకాల కసరత్తులు చేసుకుంటూ కండలు పెంచు కుంటు న్నారు. జిమ్‌కెళ్లి చెమటోడుస్తు న్నారు. అందమైన శరీరాకృతి కోసం వ్యాయామ శాలల్లో గంటల కొద్దీ కుస్తీ పడుతు న్నారు.

నిపుణుల సలహాలు పాటించాలి

చాలా మంది తొందరగా ఫలితం కనిపించాలనే ఉద్దేశ్యంతో గంటల పాటు కసరత్తులు చేస్తు న్నారు. దీని వల్ల శరీరం అలసి పోతుంది.

ముందుగా మీ పరిమితులేమిటో తెలుసుకోండి. ఎంత సేపు ఏయే వ్యాయామం చేయగలరో గుర్తించండి. అవసరమైతే నిపుణుల సూచనలు సలహాలు తీసుకోవడం మరచిపోవద్దు.

> **యువకులు అధికంగా వస్తున్నారు**
>
> యువకులు చలికాలం, వర్షాకాలంలో జిమ్‌కు వస్తున్నారు. ఉదయం, సాయంత్రం వేళ యువకులు ఎక్కువగా వచ్చి శరీర సౌష్టవం పెంచుకుంటున్నారు. నిత్యం వంద మంది యువకులు జిమ్‌కొస్తున్నారు. నామమాత్రం ఫీజు తీసుకుంటాను. జిమ్‌కు రావడంతో మానసికంగా కూడా ఎదుగుతారు. మాకు కాస్త ఉపాది కలుగుతుంది. యువ కులు శరీర సౌష్టవం పెంచుకొని పోలీస్ ఉద్యోగాలకు ఎంపిక వుతున్నారు.
>
> **- నిఖిల్‌కుమార్ గౌడ్, జిమ్ యజమాని, హయత్‌నగర్**

- వ్యాయామానికి వెళ్లే అరగంట ముందు ఆరోగ్యకరమైన కార్బోహైడ్రేడ్లు, ప్రోటీన్లు లభించే ఆహార పదార్థాలను తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడంతో శీరరం బలంగా ఉండడంతో పాటు మనిషి ధృడంగా ఉంటారు. వ్యాయామం చేసేటప్పుడు శరీరంలో నీటి స్థాయి తగ్గిపోతుంది. దీంతో మధ్య మధ్యలో కొద్దిగా నీళ్లు తాగడం చాలా మంచిది. అలాగని సాదారణంగా దాహం వేసినప్పుడు మాదిరిగా పెద్దమొత్తంలో తాగకూడదు. దాని వల్ల పొట్ట నిండినట్లుగా అనిపిస్తుంది. పెద్దగా ఆకలి వేయదు.



ఏదిపడితే అది తినకూడదు..

కష్టపడి కొవ్వును కరిగించేయగానే ఎక్కువగా ఆకలి వేయడం సహజం. ఎలాగూ కసరత్తులు చేస్తున్నాం కదా ఏమీ కాదులే అన్న బావనతో ఏదిపడితే అది పొట్ట నిండుగా లాగించేస్తున్నారు. దీని వల్ల వ్యాయామం ఫలితం కనిపించదని ఇంకా బరువు పెరుగుతుంటారని నిపుణులు పేర్కొంటున్నారు. చిన్నచిన్న చిట్కాలు పాటిస్తే వ్యాయామం చేయగానే ఎక్కువ ఆకలి నుంచి బయట పడతారు. తక్కువ కేలరీలు అధిక పీచు పదార్థాలు ఉండే ఆహార పదార్థాలు తినడం మంచిది. పండ్లు, కూరగాయలు హోల్‌గ్రైడ్స్ తక్కువ గ్లైసిమిక్ ఇండెక్స్ గల ఆహార పదార్థాలు అధికంగా తీసుకోవడం చాలా మంచిది. తద్వారా మనం తీసుకున్న పదార్థాలు శరీరసౌష్టవం పెంచడం కోసం దోహదపడుతాయి. ఒక రోజులో రెండు మూడు సార్లు ఎక్కువగా ఆహార పదార్థాలు తినడం వల్ల ఎలాంటి పలితం ఉండదు. పైగా బరువు పెరిగే ప్రమాదముందని వ్యాయామం శిక్షకులు చెబుతున్నారు. అందుకే పలుమార్లు కొద్దిగా కొద్దిగా ఆహారపదార్థాలు తీసుకోవాలి. ఆ క్రమంలో ఎక్కువ పోషకాలుండే ఆహార పదార్థాలు ఉండేలా చూసుకోవడం మరిచిపో వద్దు. ఉడికించిన కూరగాయలు పండ్లను ఎంత ఎక్కువగా తీసుకుంటే శరీరానికి అంత మంచిది.

ఎలాంటి పదార్థాలు తీసుకోవాలంటే..

వ్యాయామం చేశాక ఎలాంటి పదార్థాలు తినాలనే విషయమై చాలా మందికి తగిన అవగాహన ఉండడం లేదు. దీని వల్ల అవసరం లేనివాటిని తింటూ అవసరమైన వాటిని వదిలేయడం జరుగుతోంది. పైనాపిల్ తినడంతో ఎంజైముల పోషకాలు విచ్చిన్నానికి గురి చేసి కండరాలను పునరుద్దరింపజేస్తాయి. నిత్యం కసరత్తులు చేయడంతో అయ్యే గాయాలు వాపుల నుంచి ఉపశమనం కల్గిస్తుంది. ఇక నిత్యం తృణధాన్యాలను కూడా తీసుకోవడం చాలా మంచిది. మజ్జిగ లేదా పాలతో గాని తినడం మంచిది. గుడ్లు తీసుకుంటే చాలా మంచిది. వీటిలో ఉండే ఒమేగా 3ప్యాటీ యాసిడ్ పాప్నాటీడైలైన్‌తో చాలా లాభాలు న్నాయి. ఇక అరటిపండ్లను తీసుకోవడం కూడా మంచిది. కసరత్తులు చేసిన శరీరానికి కార్బోహైడ్రేడ్లు అవసరం. అరటి పండ్లలో ఇవి అధికంగా ఉంటాయి. శక్తి స్థాయులను పెంచ డమే కాదు. కండరాల్లో గ్లైకోజిన్ నిల్వల్ని పునరుద్దరింప చేస్తాయి. అంతేగా కుండ చేపలు తీసుకోవడం మంచిదని నిపుణు లు చెబుతున్నారు. వాటిలో ఉండే ఒమేగా 3ప్యాటీయాసిడ్ ప్రోటీన్లు శక్తి స్థాయిలను పెంచుతాయి. విటమిన్ సి, పోటాషియం పుష్కలంగా ఉంటాయి.





వ్యాయామం పూర్తికా గానే గ్లాసు నారింజ రసం తీసుకోవడం మంచిది. ప్రోటీన్ షేక్‌లో నారింజ రసాన్ని కలుపుకొని తీసుకోవాలి. డ్రైప్రూట్స్ తీసుకోవడం మరచిపోరాదు.



తూకంలో జిమ్మిక్కులు

పత్తి కొనుగోళ్లలో జీరోదందా

రైతులను నిండా ముంచుతున్న వ్యాపారులు

మ్యాన్యువల్ కాంటాలు వద్దన్నా వాటితోనే తూకాలు

మార్కెట్ కమిటీ అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోని వైనం

పెద్దేముల్: మండలంలో పత్తివ్యాపారం జోరుగా సాగుతోంది. రైతుల నుండి పత్తిని కొనుగోలు చేస్తున్న వ్యాపారులు మొత్తంగా జీరో దందా కొనసాగిస్తున్నారు. రైతుల కష్టాన్ని వ్యాపారులు జీరోదందాతో సొమ్ము చేసుకుంటున్నారు. అంతే కాకుండా ప్రభుత్వానికి రావాల్సిన సొమ్మును కూడా వ్యాపారులు కాజేస్తున్నారు. మార్కెట్ ఫీజు కట్టకుండా రైతుల పేరిట పత్తి వ్యాపారం సాగిస్తున్నారు. పెద్దేముల్ మండల కేంద్రంలో సుమారు ఐదారు మందుల దుకా ణాలు ఉన్నాయి. వీరంతా రైతులకు పంటసాగులో చీడపీడల నివారణ కోసం ఫెస్టిసైడ్స్ విక్రయి స్తున్నారు. అయితే పంటలో చీడపీడల నివారణ కోసం చాలా మంది రైతులు చేతిలో నగదు లేకపోవడం వల్ల పెట్టు బడులు పెట్టలేక వ్యాపారులను ఆశ్రయించి క్రెడిట్‌లో విత్తనాలు, పిచికారి మందులు తీసుకుపోతున్నారు. పంటచేతికి వచ్చాక దిగుబడులు అమ్ముకునే ప్రయత్నం చేస్తే వ్యాపారులు వచ్చి వాటిని తామే కొనుగోలు చేస్తామని చెపుతున్నారు. పంట వేరే వారికి విక్రయిస్తే డబ్బులు చేతికి వచ్చాక రైతు తమకు ఇస్తాడనే నమ్మకం లేదని వ్యాపారులు వారి ఆసాముల వద్ద పంటను కొనుగోలు చేస్తున్నారు. అందుకు వ్యాపారులు నిర్ణయించిన ధరకే రైతులు విక్రయించాల్సి వస్తుంది. ఒకవేళ మందులను క్రెడిట్‌లో తీసుకువచ్చిన వ్యాపారికి పంటను విక్రయించడానికి రైతులు నిరాకరిస్తే మందులు కొనుగోలు చేసిన నాటి నుండి వ్యాపారులు అధికమొత్తంలో వడ్డీ వేసే అవకాశముందని రైతులు భయపడుతున్నారు. మందులు కొనుగోలు చేసిన సమయంలోనే అసలు ధరకంటే అధికంగా వ్యాపారులు మందులు విక్రయిస్తున్నారని, రైతుల అవసరాలనే వ్యాపారులు పెట్టుబడిగా ఎంచుకుంటున్నారని పలువురు రైతులు పేర్కొంటున్నారు. మందులు ఇచ్చిన వ్యాపారికి పంటను అమ్మడానికి నిరాకరిస్తే ఇంటిముందు కూర్చుని పెట్టుబడులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని, వ్యాపారి ఇంటి ముందు కూర్చుని డబ్బుల కోసం నిలదీస్తుంటే రైతులు తట్టుకునే శక్తిలేక వ్యాపారులు అడిగిన ధరలకే పంటను విక్రయిస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. ఇదే అదునుగా వ్యాపారులు రైతులను నిలువునా మోసం చేస్తున్నట్లు తెలుస్తోంది. పత్తిని తూకం చేసే సమయంలో వ్యాపారులు రైతులను తూకం వద్ద మోసం చేస్తున్నారనే ఉద్దేశంతో వాటిని నివారించేందుకు ప్రభుత్వం ఎలక్ట్రానిక్ కాంటాలనే ఉపయోగించాలనే నిబంధన విధించినా పెద్దేముల్ మండలంలో అది ఎక్కడ అమలు కావడం లేదు. పత్తి వ్యాపారులు ఎలక్ట్రానిక్ కాంటాలకు బదులుగా మ్యాన్యువల్ కాంటాలనే వాడుతు న్నారు. వీటితో పత్తిని తూకం వేసే వ్యక్తి తనచేతి వేళ్ళతో రైతులను మోసాలకు గురిచేస్తున్నారు. అందుకు వ్యాపారి తూకం వేసే వ్యక్తికి భారీగానే నజరానా ముట్టచెపుతున్నారని తెలుస్తోంది. ఈవిషయాన్ని మార్కెట్ కమిటీ అధికారులకు ప్రజలు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడం లేదు. పెద్దేముల్ మండలంలో ఎలక్ట్రానిక్ కాంటాకు బదులుగా మ్యానువల్ కాంటాలు వాడుతున్నారని జనం ఫిర్యాదు చేసిన సమయంలో తాము వస్తున్నామని, వారిపై కేసులు పెడతామని అధికారులు చెపుతున్నారు. కాని వారి వద్దకు వెల్లి ఇలా ఫిర్యాదులు వస్తున్నాయి జాగ్రత్త అని చెప్పి వ్యాపారుల నుండి మామూళ్ళు తీసుకుని వదిలేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు వ్యాపారుల మామూళ్ళకు అలవాటు పడడంతో వ్యాపారుల ఆగడాలు జోరుగా సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మార్కెట్ కమిటీకి రావాల్సిన సెస్సుకు కూడా భారీగానే గండిపతుందని జనం ఆరోపిస్తున్నారు. వ్యాపారుల మోసాలను అరికట్టాలని కోరుతున్నారు.



What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above


19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these

24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్‌సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
 1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
 2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
 3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
 4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
 1) సాపేక్ష సిద్ధాంతం
 2) న్యూటన్ గమన నియమం
 3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
 1) సిద్ధాంతం 2) సత్యం
 3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
 1) రుగ్వేదం 2) యజుర్వేదం
 3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
 1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
 3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
 1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
 2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
 4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
 1) ఔపయోగిక విలువ
 2) వృత్తి విలువ
 3) సౌందర్య విలువ
 4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
 1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
 2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
 3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
 4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
 1) పరిశీలన 2) హస్తలాఘవ
 3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
 1) విశ్లేషణ 2) సంశ్లేషణ
 3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
 1) జ్ఞానం 2) వినియోగం
 3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
 1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
 1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
 3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
 1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
 2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
 3) సాపేక్ష సిద్ధాంతం
 4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
 1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
 2) తక్షణ పునశ్చరణ సూత్రం
 3) స్వీయగమన సూత్రం
 4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
 1) లక్ష్యాత్మక పరిశీలన
 2) తరగతి కాలం
 3) పాఠ్యాంశ నిడివి
 4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
 1) సింహావలోకనం 2) ప్రదర్శన
 3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
 1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
 2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
 3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట
 4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

టిఆర్‌టి - 2017

స్కూల్ అసిస్టెంట్ - ఫిజికల్ సైన్స్ మెథడాలజీ



19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
 1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
 3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
 1) పోస్టర్ 2) డయేరియా
 3) మాక్ ఆఫ్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
 1) చార్ట్ 2) చిత్రం
 3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
 1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
 3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
 1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
 3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
 1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
 3) అయస్కాంత ధృవాల నియమం
 4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
 1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
 3) క్రో అండ్ క్రో 4) అల్బ్రెర్టి అండ్ అల్బ్రెర్టి

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
 1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
 3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
 1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
 3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
 1) యుణికా 2) శాస్త్ర కేరళం
 3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
 1) రూపన 2) సంకలన
 3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
 1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
 2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
 4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
 1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
 3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
 1) బయోగ్యాస్---------శక్తి వనరు
 2) ------------తరగని శక్తి వనరు
 3) ----------గ్యాస్------శక్తి------
 4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
 1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
 2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
 3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
 4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
 1) గ్రీసు 2) ఈజిప్టు
 3) ఇంగ్లాండ్ 4) ఇండియా



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
 1) నైతిక 2) బౌద్ధిక
 3) సాంస్కృతిక
 4) వృత్తిపరమైన

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
 1) సాకెట్ 2) జాక్సన్
 3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
 1) సాధారణీకరించును
 2) సరైన ప్రయోగ విధానం సూచించును
 3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
 1) అధ్యయన 2) అన్వేషణ
 3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
 1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ


40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
 1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
 3) బహుమానం
 4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
 1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
 3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.





ఒరటిల్వే ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వే(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వే తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్




చుక్కలు కలపండి





బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4


జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి



నేడే బ్రహ్మాండమైన విడుదల



వెంకటాద్రి 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.30AM
BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30PM
అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
సప్న 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 2.30,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వెంకటరమణ - వరంగల్
రాజా డీలక్స్ - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - నల్గొండ
గణేష్ - ఆదిలాబాద్
రంగ 70 - వనపర్తి
మహేశ్వరి - నారాయణపేట
నవరంగ్ - గద్వాల్
భువనేశ్వరి - ఐజ
శ్రీదేవి 70 - కొత్తకోట
వెంకటేశ్వర - తొర్రూర్
అశోక 70 - కల్వకుర్తి
శాంతి 70 - మరిపెడ
వెంకటరమణ - జడ్చర్ల
వెంకటేశ్వర - తిరుమలగిరి
సాయికృష్ణ - పరిగి
శ్రీదేవి 70 ఎ/సి - చెర్ల
సంతోష్ - రామాయంపేట
శివరామకృష్ణ - వేములవాడ
మహేశ్వరి - రాయ్‌కల్
శ్రీనివాస - కడ్తాల్
సందీప్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
రాఘవేంద్ర - మక్తల్
బాలాజి - సిద్ధిపేట
వెంకటేశ్వర - తూప్రాన్
సాయిబాబా - షాద్‌నగర్
కృష్ణ కళామందిర్ - చర్ల
బృందావన్ - ఆర్మూర్

SARTHAK MOVIES



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 6.30,9.45
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శివపార్వతి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ASIAN - 4.20PM
ASIAN - 1.30PM
Cine Planet - 1.30PM
Cinetown - 9.15PM
ASIAN - 4.35,10.30
ASIAN ఎ/సి - 2.15PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

ASIAN ENTERPRISES RELEASE

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.15,1.00,3.45,6.30,8.30,11.00
PVR 10.45,1.50,7.35,10.40
PVR బంజారాహిల్స్ 10.45,7.45,11.00
PVR 10.35,4.25,7.45,10.50
PVR 10.05,1.10,4.50,7.55,11.00
INOX కాచిగూడ - 1.15,4.15,7.20
INOX బంజారాహిల్స్-4.25,7.15,10.30
Cinemas Ameerpet అమీర్‌పేట్ - 1.30,7.45,10.45
Cinemas Shameerpet శామీర్‌పేట్ - 10.00,4.15,10.30
Cine Planet కొంపల్లి - 1.25,7.25,10.10
Cinépolis 10.15,1.15,7.10,10.10
Cinépolis 10.15,1.15,7.15,10.15
Cinépolis అత్తాపూర్ - 10.00,1.00,9.30
TIVOLI సికింద్రాబాద్ 4.00,7.30
దిల్‌సుఖ్‌నగర్- 1.15,8.00,10.45
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN - 10.40,1.40,7.20,10.30
ASIAN - 10.30,4.40,7.20,10.30
CINEPRIDE - 11.30,2.30,6.30,9.30
ASIAN అత్తాపూర్ - 10.40,4.50,7.20
ASIAN RADHIKA 10.30,1.40,7.20,10.30
ASIAN దిల్‌సుఖ్‌నగర్ - 11.15,6.15
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15
MULTIPLEX BVK ఎల్.బి.నగర్ - 1.50,7.30,10.20
ASIAN SHAH చింతల్ - 11.15,6.15
ASIAN హన్మకొండ 1.25,7.05,10.15
GEETHA ASIAN నిజామాబాద్ 1.20,4.20,7.15,10.10
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
సూపర్ - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
విమల్ 70 - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.15,2.15,6.15,9.15
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | దేవి ఎ/సి - జనగాం | రామకృష్ణ - షాద్‌నగర్ | నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజిపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
వెంకటేశ్వర - హుస్నాబాద్
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
మహేశ్వరి - బాన్సువాడ
మెహరంగా - పసర

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
రాఘవేంద్ర - దేవరకద్ర

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
మల్లీశ్వరి - తిరుమలగిరి
లక్ష్మి - యాదగిరిగుట్ట

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
తిరుమల - సిసి నస్పూర్

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి



ఎక్సైజ్ కానిస్టేబుల్ కిషన్‌రావు విధి నిర్వహణలో సమర్ధవంతంగా పని చేసినందుకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ హైదరాబాద్‌లో గురువారం ఆయనకు బెస్ట్ కానిస్టేబుల్‌గా ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

-తాండూరు

విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పని చేసినందున పరిగి ఎక్సైజ్ ఎస్సై షాకీర్ అహ్మద్‌కు ఆశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ అకున్‌సబర్వాల్ బెస్ట్‌పెర్‌ఫార్మెన్స్ అవార్డు అందచేశారు.

-పరిగి



తవ్వి.. వదిలేశారు..



రోడ్డుపై వస్తున్న దుమ్మూధూళి

నిత్యం.. ప్రమాదాలు

మృత్యువాత పడుతున్న వాహనదారులు

పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రారంభించి సంవత్సరం దాటుతున్నా ముందుకు సాగని రోడ్డు పనులు

దుమ్మూధూళితో రోగాల బారిన జనం

మొయినాబాద్: ప్రతి నిత్యం ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయి.. దుమ్మూదూళితో స్థానికులు రోగాల బారిన పడుతున్నారు.. అయినా ప్రజల గురించి పట్టించుకునే వారు కరువయ్యారు.. అధికారుల అలసత్వం కాంట్రాక్టు నిర్లక్ష్యం.. ప్రజా ప్రతినిధుల పట్టింపులేమితో రోడ్డు పనులు ప్రారంభమై సంవత్సరం గడుసున్నా ముందుకు సాగడం లేదు. వివరాల్లోకెళితే.. ప్రతినిత్యం వేలాది వాహనాల రాకపోకలు జరిగే హైదరాబాద్- బీజాపూర్ రహదారి తవ్వి వదిలేయడం మూలంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్- బీజాపూర్ జాతీయ రహదారిపై గుంతలు ఏర్పడి రోడ్డు అధ్వానగా తయారుకావడంతో మొయినాబాద్‌తో పాటు మండలంలోని అజీజ్‌నగర్ చౌరస్తా, అమడాపూర్ చౌరస్తాలో, చేవెళ్లలో రోడ్డు మరమతులు చేయడం కోసం ప్రభుత్వం రూ. 11 కోట్లు మంజూరు చేసింది. ఈ పనులు ప్రారంభమై సంవత్సరం దాటుతుంది. కాని ఇప్పటి వరకు పూర్తికాలేదు. రోడ్డు పనులు ప్రారంభించిన మూడుమాసాలకు అజీజ్‌నగర్ చౌరస్తాలో పాతరోడ్డు తవ్వేసి రీబీటీ వేశారు. కానీ రోడ్డుపై పడిన వాన నీరు వెళ్లేందుకు రోడ్డు పక్కనుంచి కాలువనిర్మాణం చేయలేదు. దాంతో వర్షపు నీరు మొత్తం రోడ్డుపక్కన నిలిచిపోతుది. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు మధ్యలో చేపట్టాల్సిన డివైడర్ నిర్మాణ పనులు సైతం చేయలేదు. డివైడర్ లేక పోవడంతో వాహనదారులు మధ్యలోంచి తమ ఇష్టం వచ్చిన చోటునుంచి దాటుతుండటంతో ప్రమాదాలు జరుగుతున్నారు. అమడాపూర్ చౌరస్తాలోసైతం ఇదే పరిస్థితి ఏర్పడింది. ఆరు నెలల క్రితం మొయినాబాద్‌కు ముఖ్యమంత్రి వస్తున్నారని హడాదిడిగా ఒక్క రోజులోనే రీబీటీ వేసి వదిలేశారు. డివైడర్ నిర్మాణం చేయలేదు. వర్షపు నీరు పోయేందుకు రోడ్డు పక్కనుంచి కాలువల నిర్మాణం చేయలేదు.

రోగాల బారిన పడుతున్నాం..



రోడ్డు మరమ్మతుల్లో భాగంగా ఉన్న రోడ్డును తవ్వడంతో దుమ్ము ధూళి వస్తుంది. దీంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఆసుపత్రుల పాలవుతున్నారు.

-సామ మాదవరెడ్డి, భారతీయ కిసాన్‌సంఘ్ అధ్యక్షుడు, మొయినాబాద్

త్వరగా పూర్తిచేయాలి..



రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించి సంవ్సతరం దాటుతుంది. పనులు పూర్తికాకపోవడంతో వాహన దారులు, స్థానిక దుకాణ యజమానులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలి.

-విష్ణువర్ధన్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మొయినాబాద్

మొయినాబాద్‌లో పరిస్థితి దారుణం..

మొయినాబాద్‌లో పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో పాటు మురుగు నీరు వర్షపు నీరు నిలస్తుండటంతో మరమ్మతుల్లో భాగంగా ఉన్న పాత రోడ్డును తవ్వి కంకర డస్ట్ పోసి వదిలేశారు. ఆ తరువాత ఆరు నెలలకు ఒక పక్క సీసీ రోడ్డు వేశారు. అదికూడ పూర్తిస్థాయిలో జరగలేదు. మరోపక్క రోడ్డును తవ్వి కంకర, డస్ట్ పోసి వదిలేయడంతో రోడ్డుపై వాహనాలు వెళ్ల లేని పరిస్థితి ఏర్పడింది. దీంతో దుకానాల యజమానులు, వినియోగదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చేవెళ్లలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలో పాత రోడ్డును తవికవ సీసీ రోడ్డు వేశారు. డివైడర్ నిర్మాణం చేపట్టలేదు. పనులు మొత్తం పూర్తిచేయలేదు. ప్రస్తుతం వాహనాలు ఒక పక్కనుంచి వెతున్నాయి. దాంతో రోడ్డు దాటుతున్న సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు తవ్వేయడంతో ఆర్టీసీ బస్‌లు ఉన్న ఒక పక్క రోడ్డు పైనే ఆపుతుండటంతో బస్సు ఎక్కే సమయంలో ప్రయాణికులు రోడ్డుపై నిలుచోవాల్సి వస్తుంది. రోడ్డు పనులు పూర్తికాక పోవడంతో మండల కేంద్రంలో తరచూ ట్రాఫిక్ జామ్ అవుతుంది.

ప్రాణాలు పోతున్నా పట్టింపు లేదు

మొయినాబాద్‌లో రోడ్డు అధ్వానంగా తయారు కావడంతో పాటు మరమ్మతుల పేరుతో తవ్వి వదిలేయడంతో ఈ రోడ్డుపై తరుచూ ప్రమాదాలు జరుగుతునాయి. పనులు ప్రాంభమైన సంవత్సరంలో ఈ రోడ్డుపై జరిగిన ప్రమాదాల్లో 10 మంది వరకు మృత్యువాత పడ్డారు. 100 మందికి పైగా గాయాల పాలయ్యారు. వారం రోజుల క్రితం మోటార్ సైకిల్ అదుపు తప్పి పడిపోవడంతో పుప్పాల్‌గూడ గ్రామానికి చెందిన లక్ష్మినారామణ అనే యువకుడు అక్కడి అక్కడే మృతి చెందాడు. పనులు పూర్తి చేయించాల్సిన ప్రజా ప్రతినిధులు ప్రతి నిత్యం ఈ రోడ్డుపై తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఇక సంబంది అధికారుల ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. రోడ్డుపనులు పూర్తి చేయాలని మండల సర్వసభ్యసమావేశాలతో పాటు ప్రతిసక్షపార్టీలన్నీ ఏకమై కోరినా పాలకుల్లో, అధికారుల్లో, ప్రజాప్రతినుధుల్లో చలనం రాలేదు. ఇప్పటికైనా సంబందిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే రోడ్డుపనులు పూర్తి చేయించాలని కోరుతున్నారు.

పన్ను ఎగవేత

భారం తగ్గించినా జిల్లాలో రూ.277 కోట్ల నాలా పన్నుకు ఎసరు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి) : నగర శివార్లలో వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చకుండానే వెంచర్లు నిర్మించడంతో సర్కార్ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. రంగారెడ్డి జిల్లా పరిధిలో జరుగుతున్న అక్రమాలపై విజిలెన్స్, రెవెన్యూ అధికారులు విచారణ జరపగా దాదాపు రూ.277 .64 కోట్ల నాలా (నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ కన్వర్షన్) వసూలు కావాల్సి ఉన్నట్లు నిగ్గతేల్చారు. ఇందులో ప్రైవేటు సంస్థలతో పాటు కొన్నిప్రభుత్వ సంస్థలూ ఉన్నాయి. భూమి విలువలో మూడుశాతం నాలా ఛార్జీల కింద ప్రభుత్వం వసూలు చేస్తుంది. గతంలో ఇది 5శాతం ఉండేది. దీంతో ఎక్కువ మంది నాలా ఛార్జీలు చెల్లించకుండానే తమ వ్యవసాయ భూములను ఇతర అవసరాల కోసం వినియోగించుకుంటున్నారు. ఇది గమనించిన ప్రభుత్వం నాలా ఛార్జీలను మూడుశాతానికి తగ్గించింది. ఛార్జీల భారం తగ్గిస్తే అందరూ నాలా ఛార్జీలు చెల్లిస్తారని ప్రభుత్వం భావించి ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఆశించిన ఫలితం రాలేదు. నాలా ఛార్జీలు చెల్లించేందుకు ఇంకా అనేక మంది ముందుకు రావడం లేదు. జిల్లా వ్యాప్తంగా రియల్టర్లు, పలు సంస్థలు, వ్యక్తులు రూ.277.64 కోట్ల నాలా ఛార్జీలు ఎగవేసినట్లు బయటపడింది. ఇందులో రూ.70 కోట్లు అనధికారిక లేవుట్ల నుంచి వసూలు చేయాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఇబ్రహీంపట్నం డివిజన్‌లో అత్యధికంగా రూ.171.15 కోట్ల పన్ను ఎగవేసినట్లు గుర్తించారు.రాజేంద్రనగర్ డివిజన్‌లో రూ.101.2 కోట్లు, కందుకూరు డివిజన్‌లో రూ.4.35 కోట్లు, చేవెళ్ల డివిజన్‌లో రూ.18.44లక్షలు నాలా ఫీజులు చెల్లించలేదని తెలిసింది. నాలా ఎగవేతకు పాల్పడిన వారిలో రియల్టర్లతోపాటు పారిశ్రామికసంస్థలు, ప్రభుత్వరంగ సంస్థలూ ఉన్నాయి. పారిశ్రామికాభివృద్ధి కింద ప్రభుత్వం ఆయా సంస్థలకు నగర శివార్లలో కొన్నేళ్లుగా వేల ఎకరాలను కేటాయించిన సంగతి తెలిసిందే. ఇందులో భారీ భవన నిర్మాణాలు చేపట్టినా భూ వినియోగమార్పిడి కింద చెల్లించాల్సిన నాలా పన్నులు చెల్లించడం లేదు. ప్రభుత్వం నుంచి నామమాత్రం ధరకు భూములు తీసుకున్న సంసలూ వీటిని చెల్లించడం లేదు. కొందరైతే తమ పరపతితో మినహాయింపు కోసం ప్రత్యేక ఉత్తర్వులు తెచ్చుకున్నారు.

రికార్డులు మారని 43వేల ఎకరాల భూమి : వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా వినియోగిస్తున్నప్పటికీ ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు చెల్లించకపోవడంతో రికార్డుల్లో ఇంకా వ్యవసాయ భూములుగానే ఉన్నాయి. హైదరాబాద్ శివార్లలో వేలాది ఎకరాల భూముల్లో కొత్త కొత్త వెంచర్లు వచ్చి కాలనీలు ఏర్పాటవుతున్నా కూడా ఈ భూములు ఇంకా వ్యవసాయ భూములుగానే రికార్డుల్లో నమోదుకావడం గమనార్హం. తాజాగా ప్రభుత్వం నిర్వహిస్తున్న భూరికార్డుల ప్రక్షాళనలో అనేక ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. జిల్లాలో 21,550 సర్వేనంబర్ల పరిధిలోని 43,213 ఎకరాల వ్యవసాయ భూములు కొన్ని దశాబ్ధాలుగా వ్యవసాయేతర భూములుగా మారాయి. అయితే ఇవి ఇంకా వ్యవసాయ భూములుగానే రికార్డుల్లో కొనసాగుతున్నాయి. కొందరు నాలా చెల్లిచించినా కూడా రికార్డుల్లో మారలేదు. వీటిని తాజాగా గుర్తించిన అధికారులు మండలాలు, గ్రామాలు, సర్వేనంబర్ల వారీగా లెక్కలు తీసి వ్యవసాయేతర భూములుగా రికార్డుల్లో నమోదు చేశారు. వీటిలో ఎన్ని భూములు నాలా చెల్లించారు? ఇంకా ఎంత చెల్లించాలి? అనేదాన్ని మరోసారి పరిశీలించి కట్టని వారి నుంచి నాలా ఛార్జీలు వసూలు చేస్తారు.

రాష్ట్రంలో నియంత పాలన

మాజీ హోంమంత్రి సబితారెడ్డి

తాండూరు రూరల్ : టీఆర్ఎస్ ప్రభుత్వ మూడున్నర సంవత్సరాల పాలనలో ఇప్పటివరకు ఎలాంటి మార్పు రాలేదని రాష్ట్ర మాజీ హోంమంత్రి పి.సబితారెడ్డి అన్నారు. గురువారం తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామంలో తల్లి వెంకటమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలకే టీఆర్ఎస్ ప్రభుత్వం లేబుల్ వేస్తోందన్నారు. 24 గంటల కరెంటు, మెట్రో ట్రైన్, సాగునీటి ప్రాజెక్టులు వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడితే వాటికి లేబుల్ వేసి తమ హయాంలో అభివృద్ధి చేశామని చెప్పుకొస్తున్నారని తెలిపారు. మొయినాబాద్ - వికారాబాద్, ధారూర్ - తాండూరు వరకు ఉన్న రోడ్లే అందుకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం ప్రజల గొంతు నొక్కడానికి ప్రయత్నిస్తోందని, నియంత పాలన కొనసాగిస్తుందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ కోసం ప్రయత్నించే మంద కృష్ణమాదిగను, ఉద్యోగాల కోసం పోరాటం చేసే కోదండరాం సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా,



మాట్లాడుతున్న మాజీ హోంమంత్రి సబితారెడ్డి

గిరిజనులకు, ఆదివాసులకు విభేదాలు సృష్టిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదనీ, ప్రభుత్వం పథకాలకు నిధులు మంజూరు చేయడం లేదని, ఆదివాసుల, గిరిజనుల గొడవ, సైన్స్ కాంగ్రెస్‌లకు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ. 2 లక్షల రుణాలు, నిరుద్యోగులకు రూ. 3 వేల భృతి, పత్తి, కంది, వరిపంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, ఇందిరమ్మ ఇళ్లుపొందిన లబ్ధిదారులకు మరో అదనపు గది ఇచ్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 14వ ఆర్థిక సంఘం నిధులు ఇతర వాటికి మళ్లిస్తూ అభివృద్ధి పనులను ఫ్రీజింగ్ పేరిట కాలయాపన చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రాణహిత చేవేళ్లతోనే నీటిని సరఫరా చేసేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందన్నారు. పాలమూరు ద్వారా నీటిని అందిస్తామని టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందనీ, ఎట్టి పరిస్థితుల్లో పాలమూరు నీటిని వికారాబాద్, తాండూరు, పరిగి ప్రాంతానికి అందించడం అసాధ్యమన్నారు. కొడంగల్‌లో ఎన్నికలు నిర్వహిస్తే రేవంత్‌రెడ్డి గెలుపు ఖాయమని స్పష్టం చేశారు. కొడంగల్‌లో టీఆర్ఎస్ గెలుపు కోసం మంత్రులంతా తిరుగుతున్నారన్నారు.

సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్, మున్సిపల్ మాజీ చైర్మన్లు లక్ష్మారెడ్డి, విశ్వనాథ్‌గౌడ్, కౌన్సిలర్లు లింగదళి రవి, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసాచారి తదితరులున్నారు.



జాతీయ స్థాయి బహుమతులతో డాన్స్ మాస్టర్ అశోక్

జానపద కళాకారుడికి జాతీయ స్థాయి బహుమతులు

తాండూరు : ఒడిస్సా డాన్స్ కల్చరల్ సెంటర్, జగన్నాథ్ మందిర్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో సంస్కృతిక సంకలన్ కార్యక్రమంలో తాండూరు ఫైన్ ఆర్ట్స్ కల్చరల్ అకాడమి డాన్స్ మాస్టర్ అశోక్ పోతురాజు వేషాధారణ నృత్యం ప్రదర్శించగా, ఓపెన్ క్యాటగిరి షో విభాగంలో జాతీయస్థాయి మొదటి బహుమతి లభించింది. సర్టిఫికెట్‌తోపాటు మెడల్, షీల్డ్‌లను అందుకున్నారు.

7న కందనెల్లిలో మెగా వైద్య శిబిరం



వైద్య శిబిరం బ్రోచర్

తాండూరు : ఇండియన్ రేడియాలజికల్, ఇమేజింగ్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర విభాగం సహకారంతో కందనెల్లి ఫ్యామిలీ ఆధ్వర్యంలో మెగా మల్టీ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు రవీందర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఈ వైద్య శిబిరంలో కేర్, బసవతారకం, ఇండో అమెరికా క్యాన్సర్ హాస్పిటల్, ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, అపోలో, సెంచరీ ఆస్పత్రులకు చెందిన 60 మంది ప్రముఖ వైద్య నిపుణులతో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య శిబిరంలో కీళ్ల నొప్పులు, గుండె సంబంధిత, ఉదర కోశ, జీర్ణకోశ, చర్మవ్యాధులు, నరాలు, స్త్రీల వైద్య నిపుణులు, చిన్నపిల్లల వైద్య నిపుణులు, పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తామని తెలిపారు. శిబిరానికి రాష్ట్ర వైద్య మౌలిక వసతుల చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి రూ.లక్ష విలువచేసే మందులను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు.

అవార్డు గ్రహీతలను అభినందించిన అకున్ సబర్వాల్

వికారాబాద్ : గుడుంబా, గంజాయి నియంత్రించడంలో ప్రతిభ కనబరిచి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ చేతుల మీదుగా అవార్డులు పొందిన పరిగి ఎక్సైజ్ ఎస్ఐ ఎండీ షకీర్ అహమ్మద్, తాండూరు ఎక్సైజ్ కానిస్టేబుల్ కిషన్‌రావులను జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కె.వరప్రసాద్ అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని ఇతర అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఆయన సూచించారు.

ఘనంగా ఎమ్మెల్సీ రాజు జన్మదిన వేడుకలు



ఎమ్మెల్సీ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న జెమ్మి నాగమణి దేవేందర్, దుండిగల్ సర్పంచ్ కావలి గణేష్

దుండిగల్ : రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు గురువారం శంభీపూర్‌లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఉదయాన్నే రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకుని అక్కడి నుంచి మంత్రి హరీష్‌రావును కలిశారు. అ తర్వాత ఇంటి వద్ద ఆయన జన్మదినం సందర్భంగా అభిమానులు, కార్యకర్తల మధ్య కోలాహలం నెలకొంది. ఎమ్మెల్యే వివేకానంద్, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావు, ఎంపీపీ సన్న కవిత, సర్పంచ్‌లు జెమ్మినాగమణి దేవేందర్, కావలి గణేష్, ఎంపీటీసీలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసులు, రెవెన్యూ, మండల పరిషత్, ఉద్యోగులు, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఆయన సన్నిహితులు, వివిధ మండలాల నుంచి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలు పెద్దఎత్తున రావడంతో దాదాపు కిలోమీటర్ మేర ఆయన నివాసం వద్ద వాహనాలను పార్కింగ్ చేశారు.

రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలి

వికారాబాద్ జిల్లా ఇన్‌చార్జి జేసీ సంధ్యారాణి

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

జిల్లాలో లబ్ధిదారులకు రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని జిల్లా ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి డీలర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో వికారాబాద్, నవాబ్‌పేట్, మర్పల్లి, కోట్‌పల్లి మండలాల రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. డీలర్లు ప్రతినెలా 16వ తేదీ నుంచి 18వ తేదీలోగా రిలీజ్ ఆర్డర్ల కోసం డీడీలు చెల్లించాలని స్పష్టం చేశారు. డీడీలు అందజేసిన డీలర్లకు 18 నుంచి 30వ తేదీలోగా గోదాముల నుంచి సరుకులను రేషన్ దుకాణాలకు తరలించాలని తెలిపారు. సరఫరా చేసిన రేషన్ సరుకులను రేషన్ కార్డుదారులకు ఒకటి నుంచి 15వ తేదీ వరకు పంపిణీ చేయాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా డీలర్లు తమకు ఎదురవుతున్న సమస్యలను వివరించగా, త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని జేసీ హామీ ఇచ్చారు. సమావేశంలో డీసీఎస్‌వో పద్మజ, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఏఎస్‌వో నర్సింహరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి జేసీ సంధ్యారాణి, హాజరైన డీలర్లు

కమ్యూనిటీ ఫ్రెండ్లీ పోలీసింగ్ మరింత పటిష్టవంతం

వికారాబాద్ ఎస్పీ అన్నపూర్ణ

(ఆంధ్రజ్యోతి, వికారాబాద్)

జిల్లాలో కమ్యూనిటీ ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను పటిష్ఠవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్పీ టి.అన్నపూర్ణ అన్నారు. గురువారం స్థానిక కొండ బాలకిష్టారెడ్డి గార్డెన్స్‌లో నిర్వహించిన కమ్యూనిటీ పోలీస్ ఆఫీసర్స్ (సీపీవో) ప్రాజెక్టు వలంటీర్ల అవగాహనా సదస్సులో ఆమె మాట్లాడారు. పోలీసు సేవలను మరింత విస్తృతపరిచేందుకు జూనియర్, డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న ఆసక్తికలిగిన విద్యార్థులను సీపీవో వలంటీర్లుగా నియమించనున్నట్లు తెలిపారు. పోలీసులు నిర్వహించే విధులైన శాంతిభద్రతలు, ట్రాఫిక్, ఐటీ, షీటీం, క్రైమ్, నైట్‌బీట్లు, డేబీట్లు, బ్లూకోట్స్, 100 డయల్, యోగా, కమ్యూనిటీ పోలీసింగ్ తదితర అంశాల్లో వారికి శిక్షణ ఇచ్చి విధులు నిర్వహించేలా చూస్తామన్నారు. అంతేకాకుండా బాల్య వివాహాలు, రైతు ఆత్మహత్యల నివారణ కోసం చేపట్టే కార్యక్రమాల్లోనూ వారి సేవలు వినియోగించుకోనున్నట్లు ఆమె తెలిపారు. సీపీవో ప్రాజెక్టు రాష్ట్రంలో తొలిసారిగా వికారాబాద్ జిల్లాలోనే చేపట్టడం జరిగిందనీ, ఈ కార్యక్రమంలో భాగంగానే వలంటీర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి డ్రెస్‌కోడ్ అమలు చేయనున్నట్లు చెప్పారు. పోలీసులు నిర్వహించే విధుల్లో వారిని భాగస్వాములు చేసి కమ్యూనిటీ



మాట్లాడుతున్న ఎస్పీ అన్నపూర్ణ, హాజరైన విద్యార్థినులు

ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను మరింత పటిష్ఠవంతమయ్యేలా చూస్తామని తెలిపారు. సీపీవో వలంటీర్లు ఆయా గ్రామాల్లో డ్వాక్రా మహిళలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, పోలీసు సిబ్బందితో కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, జరుగుతున్న మోసాలపైన ప్రజలకు అవగాహన కల్పిస్తారని అన్నారు. జిల్లాలో ఏ గ్రామంలోనూ బాల్యవివాహం జరగవద్దని, చదువును మధ్యంతరంగా ఆపేసి జీవితాలను నాశనం చేయకూడదని ప్రజలతో హామీ తీసుకోవాలని ఆమె వలంటీర్లకు సూచించారు. కమ్యూనికేటివ్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో పనిచేసిన వలంటీర్లకు బెస్ట్ కమ్యూనికేటివ్ సర్టిఫికెట్ అందజేయనున్నట్లు చెప్పారు. పోలీసు శాఖ పరంగా నిర్వహించే వివిధ పరీక్షల్లో ఈ సర్టిఫికెట్ కలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు.

జిల్లా అదనపు ఎస్పీ పి.నర్సింహులు మాట్లాడుతూ, పోలీసులపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించి పోలీసులు అందించే సహాయం గురించి వలంటీర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పోలీసులు నిర్వహించే విధుల్లో సీపీవో వలంటీర్ల భాగస్వామ్యం పెంపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శిరీష, డీసీఆర్‌బీ ఎస్ఐ, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



భారమవుతున్న

'బరువు'

● స్థూలకాయంతో ఇక్కట్లు ● బీపీ, షుగర్, అనారోగ్య సమస్యలు

● కొవ్వును తగ్గిస్తే ఆనందమయ జీవితానికి ఆస్కారం

రంగారెడ్డి: 'బరువు' భారమవుతోంది..మారుతున్న పరిస్థితులు.. ఆహారపు అలవాట్లు.. స్థూలకాయానికి కారణాలుగా మారుతున్నాయి... ప్రతీ రోజు తీసుకునే ఆహారంలో కొవ్వు పదార్థాల శాతం పెరుగుతుండడంతో బరువు కూడా అదే మాదిరిగా పెరుగుతుందనడంలో ఎలాంటి సందేహాలు లేవు. ప్రస్తుతం సమాజంలో ప్రతీ ముగ్గురిలో ఇద్దరు స్థూలకాయంతో బాధపడుతున్నారు. కొవ్వు అధికంగా ఉన్న ఆహార పదార్థాలు తింటే బీపీ, స్థూలకాయం, మధుమేహం వ్యాధులు సైతం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. శరీరంలో కొవ్వు అధికంగా ఉంటే గ్లూకోజ్‌లో హెచ్చుతగ్గులు జరిగి ఇన్సూలిన్‌పై ప్రభావం పడుతోంది. ఈ పరిస్థితుల్లో రోజువారి ఆహారంలో కొవ్వును పెంచే వస్తువులను గుర్తించి వాటికి దూరంగా ఉంటే స్థూలకాయ బాధ నుంచి విముక్తి పొందే అవకాశాలున్నాయి. కొవ్వును తగ్గించే పదార్థాలపై 'ఆంధ్రజ్యోతి' వివరిస్తున్న అంశాలు ఇవీ...



పెసరపప్పు

నిత్యం పెసరపప్పు తినే వారికి అధిక మొత్తంలో విటమిన్లు, ప్రోటీన్లు అందుతాయి. ఇందులో కాల్షియం, పొటాషియం, ఇనుము పుష్కలంగా ఉంటాయి. ఏ, బీ, సీ, ఈ విటమిన్లు, ప్రోటీన్లు, ఫైబర్లు ఎక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువగా ఉండడంతో బరువు పెరిగే అవకాశాలు లేవు.



యాలకులు

మనం తినే ఆహారం సాఫీగా జీర్ణమైతేనే తగినంత జీవశక్తి లభిస్తుంది. యాలకలు జీర్ణక్రియను పెంచడంలో సహకరిస్తుంది. శరీరంలో పేరుకుపోయిన అదనపు కొవ్వును తొలగించి జీవశక్తిని అందిస్తాయి. ప్రతీ రోజు కనీసం ఒక్కసారైన యాలకలను ఆహారంలో తీసుకుంటే మంచిది.



తేనె...

సహజసిద్ధంగా లభించే తేనె ఎన్ని రోజులు ఉంచినా పాడవదు. మధురమైన రుచిని అందించడమే కాకుండా స్థూలకాయాన్ని తగ్గించంలో తేనె సమగ్రంగా పనిచేస్తుంది. తక్కువ సమయంలో శరీరానికి ఎక్కువ శక్తినిస్తుంది. ప్రతీ రోజు ఉదయం వేడినీళ్లలో కొంత తేనె కలిపి సేవిస్తే చురుగ్గా ఉండడంతో పాటు బరువు నియంత్రణలో ఉంటుంది.



కరివేపాకు

మనిషి శరీర బరువును తగ్గించడంలో కరివేపాకు ఎంతో ఉపయోగపడుతుంది. దీంతో పాటు శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్లు, చెడు కొవ్వును కరిగిస్తుంది. కరివేపాకును కూరలో వేసినా, లేదా జ్యూస్ చేసుకొని తాగినా సత్ఫలితాలను ఇస్తుంది.



ఆలివ్ నూనె

మిగతా నూనెలతో పోల్చుకుంటే ఆలివ్ నూనె ధర అధికంగా ఉంటుంది. సన్‌ఫ్లవర్, గ్రౌండ్‌నట్ ఆయిల్ కంటే కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది. ఆలీవ్ నూనెలోని యాంటి ఆక్సిడెంట్స్‌లు బరువును అదుపులో ఉంచడమే కాకుండా గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఎంతో మేలు చేస్తుంది.



సజ్జలు..

సజ్జల్లో అత్యధిక ఫైబర్ ఉంటుంది. రాగి, జొన్న, గోధుమలు ఎక్కువగా వాడితే తక్కువగా కొలెస్ట్రాల్‌తో పాటు ఎక్కువగా ఫైబర్ లభిస్తుంది. సజ్జలతో చేసిన రొట్టెలు తింటే తక్కువ కొవ్వుతో కూడిన ఆహారంతో పాటు కొలెస్ట్రాల్ దరిచేరకుండా ఉంటుంది.



లవంగాలు

ఉత్తమ ఔషధ గుణాలు కలిగిన వాటిలో లవంగాలు ముందు వరుసలో ఉంటాయి. మధుమేహాన్ని దరిచేరనీయకుండా లవంగాలు పోషకాలు అందిస్తాయి. రోజు ఆహారంలో భాగంగా లవంగాలను చేర్చుకుంటే జీర్ణకోశ వ్యాధుల నుంచి ఉపశమనం పొందవచ్చు. బరువు కూడా తగ్గించుకోవచ్చు.



మిరప

మనం తీసుకున్న ఆహారంలో కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో మిరప అద్భుతంగా పనిచేస్తుంది. ఆహారం తిన్నాక కేవలం 20 నిమిషాల్లోనే మిరప తన ప్రభావాని చూపిస్తుంది. మిరపలోని క్యాప్సిప్ కేలరీలను వేగంగా ఖర్చు చేయడానికి దోహదపడుతంది. కేలరీలు త్వరగా ఖర్చయితే శరీరంలో కొలెస్ట్రాల్ పెరగకుండా అదుపులో ఉంటుంది.



క్యాబేజీ

తరచూ క్యాబేజీ తినేవారిలో శరీర బరువు అదుపులో ఉంటుంది. బరువును తగ్గించేందుకు క్యాబేజీ చక్కగా ఉపయోగపడుంది. కొలెస్ట్రాల్ తగ్గించడంలో క్యాబేజీ పనిచేస్తుంది. నూనెలతో కాకుండా ఉడికించిన క్యాబేజీని తినడం ఎంతో ఆరోగ్యకరం.



మజ్జిగ

ప్రతీ రోజు గ్లాసెడు మజ్జిక తాగితే 2.2 గ్రాముల మంచి కొవ్వు, 99 కేలరీలు లభ్యమవుతాయి. పాలల్లో 8.9 గ్రాముల కొవ్వు, 150 కేలరీలు ఉంటాయి. శరీరంలో తక్కువ కొవ్వును చేర్చి ఎక్కువ శక్తిని అందించడంలో మజ్జిగ పనిచేస్తుంది. వెన్న తీసిన మజ్జిగను ప్రతీరోజు సేవిస్తుండడంతో బరువును తగ్గించుకోవచ్చు.

పసుపు..



ప్రతీ రోజు తినే ఆహార పదార్థాల్లో పసుపు ప్రధానంగా ఉంటుంది. వీలైనంత వరకు ఎక్కువ మొత్తంలో పసుపును వాడితే గుండె పనితీరు మెరుగ్గా ఉంటుంది. పసుపు శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను బయటకు పంపడంలో కీలకంగా వ్యవహరిస్తుంది. రక్తకణాల్లో రక్తం గడ్డకట్టే సమస్యను సమూలంగా తొలగిస్తుంది. గుండెపోటు రాకుండా నియంత్రించడంలో పసుపు చక్కగా పని చేస్తుంది. రోజు తినే ఆహారంలో పసుపును అధిక మొత్తంలో చేర్చితే కొవ్వు పెరుగకుండా చూసుకోవచ్చు.

జీవో 111కు నిరసనగా

బహిరంగ సభ ఏర్పాటు చేస్తాం

▸ చేవెళ్ల పార్లమెంటు నియోజిక వర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కార్తీక్‌రెడ్డి

▸ జీవో 111 మూలంగా అభివృద్ధి కుంటుపడింది ▸ షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రతాప్‌రెడ్డి

మొయినాబాద్: జీవో 111 పై పరిష్కారం వచ్చేంత వరక పోరాటం సాగిస్తామని.. జీవో పరిదలోని 84 గ్రామాల ప్రజలు పడుతున్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల ఆఖరులో భారీ భహిరంగ సభ ఏర్పాటు చేస్తామని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చేవెళ్ల పార్లమెంటు నియోజిక వర్గం ఇన్‌చార్జ్ కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మొయినాబాద్ మండల కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్‌లో జీవో 111పై అఖిల పక్షసమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలు తెలియ జేశారు. సమావేశంలో పాల్గొన్న కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ జీవో 111 శాస్త్రీయంగా లేదని అన్నారు. ఈ జీవోపై జరిగే పోరాటంలో రాజకీయ పార్టీలతో పాటు ఆయా గ్రామాల్లోని మహిళలు, యువకులు, రైతులు ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని అన్నారు. జీవో ఎత్తివేస్తామని, లేదా సడిలిస్తామని ఎన్నికల సమయంలో చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటికీ మాట నిబెట్టుకోలేదని అన్నారు. 84 గ్రామ గా్రమాల ప్రజకు శాపంగా మారిన జీవో విషయంలో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి చెప్పి సమస్య పరిష్కరించేంత వరకు విశ్రమించేది లేదని తెలిపారు.

అభివృద్ధి కుంటుపడింది.

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

జీవో 111 మూలంగా ఆయా గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. మొయినాబాద్‌లో జరిగిన అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్నా ఆయన మాట్లడుతూ జివో 111 ప్రభావం షాద్‌నగర్ నియోజికర్గంపై కూడ పడిందన్నారు. హైదరాబాద్‌కు చేరువులో ఉన్న చెవెళ్ల రాజేంద్రనగర్ నియోజిక వర్గాలు జీవో 111 మూలంగా అభివృద్ధి చెందడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో చేవెళ్ల సభలో పాల్గొన్న కేసీఆర్ అధికారంలోకి రాగానే ఎత్తేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు చేసింది ఏమి లేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయా గ్రామాల ప్రజలు ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్‌రాజ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పెంటారెడ్డి, టఫ్ రాష్ట్ర కార్యదర్శి భీమ్ భరత్, డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్ స్వామి, వివిధ గ్రామాల సర్పంచులు జీవో 111 మూలంగ జరుగుతున్న ఇబ్బందులు, భవిష్యత్తులో చేయాల్సిన కార్యక్రమాలపై మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్‌రాజ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పెంటారెడ్డి, టఫ్ రాష్ట్ర కార్యదర్శి భీమ్‌భరత్, డీసీసీ మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి, కొత్త నర్సింహారెడ్డి, కంజర్ల భాస్కర్, షాబాద్ దర్శన్, దారెడ్డి కృష్ణారెడ్డి, కోట్ల నరోత్తంరెడ్డి, వీరభద్రస్వామి, మానెయ్య, ఈగ రవీందర్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, శంషాబాద్ జడ్పీటీసీ బూర్కుంట సతీష్, శంకర్‌పల్లి ఎంపీపీ నర్సింలు, కొత్తూర్ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, వేణుగౌడ్, చింపుల సత్యనారాయణరెడ్డి, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉనికి కోసం ప్రతిదీ రాజకీయం చేస్తూ

అభివృద్ధి నిరోధకంగా మారిన విపక్షాలు

టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు: ప్రభుత్వం చేపడుతున్న ప్రజారంజక పాలన, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి భవిష్యత్తులేదని గ్రహించిన విపక్షాలు ఉనికి కోసం రాష్ట్రంలో ప్రతిదీ రాజకీయం చేస్తూ అభివృద్ధి నిరోదకంగా మారాయని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రగతి నిరోధకంగా మారిన స్వార్థరాజకీయ శక్తులకు ప్రజలే తగిన గుణ పాఠం చెబుతారన్నారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షోభంలో కూరుకుపోయిన విద్యుత్, వ్యవసాయ రంగాలను గట్టెక్కించి రైతుల ఇబ్బందులు తీర్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి ద్వారా బీడు భూములకు సాగునీరిందించి రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్‌ను అందిస్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ అవి తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అంతరించిపోయిన కులవృత్తులకు చేయూతనందించి వారిని ఆదుకోవడం ద్వారా ఆయా వృత్తులకు మళ్లి ఆదరణ లభిస్తుందని శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో మరెక్కడ లేని విదంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూ వినూత్న సంక్షేమ, అబివృద్ధి పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. సంక్షేమంలో దేశానికే తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్‌ఇరిగేషన్ ద్వారా కల్వకుర్తి నియోజకవర్గంలోని బీడు భూములకు సాగునీరిందించేందుకు ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని చెప్పారు. కెఎల్ఐ కాల్వల నిర్మాణంతో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం తగిన విధంగా పరిహారం అందిస్తుందని చెప్పారు. ఈ విషయంలో కొన్ని పార్టీలు రాజకీయ లబ్ధికోసం అనవసర రాజకీయాలు చేస్తూ రైతులను రెచ్చగొట్టడం తగదన్నారు. ప్రాజెక్టుల పనుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఒక వైపు ఆరోపణలు చేస్తున్న నాయకులే మరో వైపు పనుల వేగవంతానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుంటే అడ్డుపడుతుండడం వారి అవకాశ వాద రాజకీయాలకు నిదర్శనమని గోలి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ జిల్లా రైతు విభాగం నాయకుడు రూపం వెంకట్‌రెడ్డి, టీఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు సురమళ్ల సుభాష్, గుమ్మకొండ రాజు, చంద్రశేఖర్‌రెడ్డి, రవికుమార్, ప్రసాద్, తదితరులు ఉన్నారు.



ప్రత్యేక పూజలు చేస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సతీమణి కల్పన

అనంతుడి సేవలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సతీమణి

అనంతగిరి : అనంతగిరిలో కొలువైన శ్రీ అనంత పద్మనాభ స్వామిని గురువారం ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథన్ సతీమణి కల్పన దర్శించుకున్నారు. ఆమెతోపాటు హైకోర్టులో పనిచేసే పలువురు ఇతర న్యాయమూర్తుల సతీమణులు కూడా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు, అధికారులు వారికి స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ అర్చకులు స్వామి వారి చరిత్ర, దేవాలయ ప్రాశస్త్యం గురించి వివరించారు. అనంతరం వారు వికారాబాద్ శివారులో శ్రీబుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

సంక్రాంతి తర్వాత గ్రామాల్లో విస్తృత పర్యటన

మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు : సంక్రాంతి తర్వాత వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటన చేసి అభివృద్ధి పనులు ప్రారంభించడంతోపాటు సమీక్షిస్తానని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని ఎంపీటీ హాల్‌లో జరిగిన నియోజకవర్గ టీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలు ఉన్నా లేకున్నా తానెప్పుడూ ప్రజల మధ్యనే ఉంటానని, కాంగ్రెస్ నాయకులు మాత్రం ఎన్నికల ముందే ప్రజల ముందుకు వస్తారని అన్నారు. తాండూరు ప్రాంతంలో అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చామని గ్రామాల వారీగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తానని, తాండూరు పట్టణంలో వార్డుల వారీగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తానని పేర్కొన్నారు. హమాలీలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయిస్తానని పేర్కొన్నారు. తాండూరు ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ టీఆర్ఎస్ పార్టీ పరిశీలకులు, ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ బీసీలకు బడ్జెట్‌లో రూ.13వేల కోట్లు కేటాయించారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 210 గురుకుల పాఠశాలలను ఏర్పాటుచేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. రైతులను ఆదుకునేందుకు 24గంటలపాటు ఉచిత విద్యుత్‌ను అందించి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులందరికీ మేలు కల్పించే కార్యక్రమాలను ముందుకు తీసుకువస్తున్నదని అన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పేది చేసే ప్రభుత్వమని పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య, మౌలిక వసతుల చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి మాట్లాడుతూ తాండూరులోని జిల్లా ఆస్పత్రిలో ఐసీయూ యూనిట్‌తోపాటు అనంతగిరిలో ఆయూష్ ఆస్పత్రిని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఫిబ్రవరి నాటికి ఈ పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. రాష్ట్ర విద్య మౌలిక వసతుల చైర్మన్ నాగేందర్‌గౌడ్ మాట్లాడుతూ రూ.19కోట్లతో తాండూరులో మైనారిటీ కళాశాల ఏర్పాటు కాబోతున్నదని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ఏనాడూ మాట్లాడని కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి ప్రస్తుతం జోకర్ పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమకారులను గన్‌మెన్‌లతో కొట్టించారని ఆరోపించారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ పెంటారెడ్డి, రాష్ట్ర టీఆర్ఎస్ కార్యదర్శి కరణం పురుషోత్తంరావు, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కోట్రిక విజయలక్ష్మి, పట్టణ టీఆర్ఎస్ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, పెద్దే ముల్, యాలాల, బషీరాబాద్, తాండూరు మండలాల పార్టీల అధ్యక్షులు కోహీర్ శ్రీను, సిద్రాల శ్రీనివాస్, వెంకట్‌రాంరెడ్డి, రాందాస్, తాండూరు టీఆర్ఎస్ మహిళ విభాగం అధ్యక్షురాలు అనురాధ, నాయకులు విజయదేవి, జడ్పీటీసీ రవీందర్‌గౌడ్, ఎంపీపీలు సాయన్నగౌడ్, లక్ష్మమ్మలు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు విద్యార్థుల ఎంపిక

షాద్‌నగర్‌టౌన్ : తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ కరాటే డూ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7న హైదరాబాద్ బండ్లగూడలో గల డాన్‌బాస్కో స్కూల్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్‌కు షాద్‌నగర్ యాదవ బుడోఖాన్ కరాటే క్లబ్‌కు చెందిన 60మంది విద్యార్థులు ఎంపికైనట్లు క్లబ్ వ్యవస్థాపకుడు మల్లేష్ యాదవ్ తెలిపారు. ఈ పోటీలకు తెలంగాణలోని అన్ని రాష్ట్రాల నుంచి కరాటే మాస్టర్లు, విద్యార్థులు పాల్గొంటున్నారని వివరించారు. ముఖ్యఅతిథులుగా సినీ హీరో సుమన్, శాసన మండలి చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌లు పాల్గొని బహుమతులు అందిస్తారని వివరించారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో మల్లేష్ యాదవ్